
వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 27, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


## ఆర్ట్స్ కళాశాలలో
# ముగిసిన జాతీయ సదస్సు



16లో

# వామ్మో వేడి
## సుర్రు మంటున్న సూరీడు



- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- పెరిగిన విద్యుత్ వినియోగం
- ఏసీలు, కూలర్లు ఉపయోగిస్తున్న జనం
- తగ్గుతున్న భూగర్భ జలం
- శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ

2లో

మహాశివరాత్రి పర్వదినంతో చలికాలం ముగిసింది. ఆ తర్వాత రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. ఉదయం 10 గంటల నుండి ఎండ వేడిమి పెరుగుతుంది. మధ్యా హ్నానికి సూర్యుడు సుర్రు మంటున్నాడు. గృహాల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ప్రజలు వాడుతున్నారు. మూలన ఉన్న కూలర్లు, ఏసీలు బయటికి తీస్తున్నారు. ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుంటే రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటినుండే జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గృహాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. ఇంతకుముందు వేడినీళ్లతో స్నానం చేసిన ప్రజలు ప్రస్తుతము చల్ల నీళ్లతో స్నానాలు చేస్తున్నారు.

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

## మహబూబాబాద్ కలెక్టర్‌గా
# స్నేహశబరీష్



**మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్ ను నియమిస్తు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూ బాబాద్ జిల్లా ఎస్పీగా ప్రస్తుతం శబరీష్ విధు లు నిర్వహిస్తున్నారు. ఒకే జిల్లాలో భార్యభర్తలు ఇద్దరు జిల్లా అత్యున్నత స్థాయి అధికారులుగా ఉడబోతుం డడం జిల్లా అభివృద్ధికి కలిసోచ్చే అవకాశమని పలువురు చర్చించుకుంటున్నారు. ఇలాంటి అవకాశం రావడం చాలా అరుదుగా జరుగుతుందని మహబూ బాబాద్ జిల్లాకు ఈ అవకాశం దక్కడంతో పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వరంగల్ కోర్టుకు
# బాంబు బెదిరింపు



2లో

కోర్టుకు మెయిల్ చేసిన అనాధికారిక వ్యక్తులు.. తక్షణమే స్పందించిన సుబేధారి పోలీసులు

# 1937.21 కోట్ల రుణాలు అందజేత
## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :** ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాలకు 2971.20 కోట్లు రుణాలు అందించడం లక్ష్యం కాగా డిసెంబర్ మాసం నాటికి 1937.21 కోట్ల రుణాలు అందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కన్సల్టేటివ్, జిల్లా స్థాయి రివ్యూ కమిటీ మరియు జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం

## ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా కరీంనగర్ కలెక్టర్‌గా బదిలీ



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 26:** ఏటూర్ నాగారం ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా ఐఏఎస్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్ర మిశ్రా ఐటిడిఎ పిఓగా రెండు సంవత్సరాల కాలం పాటు ఆదివాసి గిరిజనులకు సేవలందించారు. ప్రస్తుతం ఆమె స్థానంలో ప్రభుత్వం ఇంకా ఎవరిని నియమించలేదు.

# 1937.21 కోట్ల రుణాలు అందజేత

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాలకు 2971.20 కోట్లు రుణాలు అందించడం లక్ష్యం కాగా డిసెంబర్ మాసం నాటికి 1937.21 కోట్ల రుణాలు అందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కన్సల్టేటివ్, జిల్లా స్థాయి రివ్యూ కమిటీ మరియు జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఈ, హౌసింగ్, విద్య, వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు.



ఆయా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులను సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న నిధులు బ్యాంకర్లు నిడలా చేయొద్దని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు నెలకొల్పుకునేందుకు సెరికల్చర్ చేపట్టేందుకు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు సకాలంలో రుణాలు అందించాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. పంట రుణాలు చెల్లించిన రైతులకు తిరిగి రెన్యూవల్ చేయడం లేదని, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయాన్ని ఆపుతున్నారని అన్నారు. రెన్యూవల్ కాకుండా ఇబ్బందులు పడే 100 మంది రైతులను చూపిస్తానని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రుణాలు చెల్లించని వారికి అవగాహన కల్పించి వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కానీ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు. బ్యాంకర్లు రుణాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ప్రజలు, రైతులతో మంచిగా ఉండాలని, అపుడే లావాదేవీలు బాగా జరుగుతాయని స్పష్టం చేశారు. మొండి కేసులు వివరాలు నాకు చెప్పండి నేను వసూలు చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా రిలేషన్ మెయింటైన్ చేయాలని సూచించారు. కొంతమంది బ్యాంకర్ల వల్ల మంచి రైతులు సైతం ఇబ్బంది పడుతున్నారని ... సక్రమంగా చెల్లించని వారు మంచిగా రుణాలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో డైరీ యూనిట్ కు మంచి అవకాశం ఉందని, డైరీ యూనిట్ ఏర్పాటు కు రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, యూబీఐ డిజిఎం, టిజిబి ఆర్ ఎం, ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుర్రు మంటున్న సూరీడు

**పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**
**పెరిగిన విద్యుత్ వినియోగం**
**ఏసీలు, కూలర్లు ఉపయోగిస్తున్న జనం**
**తగ్గుతున్న భూగర్భ జలం**
**శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : మహాశివరాత్రి పర్వదినంతో చలికాలం ముగిసింది. ఆ తర్వాత రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతు న్నాయి. ఉదయం 10 గంటల నుండి ఎండ వేడిమి పెరుగుతుంది. మధ్యా హ్నానికి సూర్యుడు సుర్రుమంటున్నాడు. గృహాల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ప్రజలు వాడుతున్నారు. మూలన ఉన్న కూలర్లు, ఏసీలు బయటికి తీస్తున్నా రు. ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుంటే రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటినుండే జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గృహాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. ఇంతకుముందు వేడినీళ్లతో స్నానం చేసిన ప్రజలు ప్రస్తుతము చల్ల నీళ్లతో స్నానాలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో కొంతమేరకు చలిగా ఉంటున్నప్పటికీ ఉదయం వేళల్లో మాత్రం ఎండ మండిపోతుంది. చలికాలంలో విద్యుత్ వినియోగము అంతంతమాత్రంగానే జరుగగా ప్రస్తుతము విద్యుత్ మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. ప్రభుత్వము 200 యూనిట్లు లోపు విద్యుత్తు వినియోగించుకున్న వారికి జీరో బిల్లులు వస్తున్న సంగతి తెలిసిందే. ఎండలు మండుతుండడంతో జీరో బిల్లులకు పరిమితమైన విద్యుత్ వినియోగదారులు అధిక విద్యుత్తు వాడి బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మరింత పెరిగి విద్యుత్తు వినియోగం కూడా అధికమవుతుంది. ఈ సంవత్సరం వర్షాలు కూడా అధికంగా పడ్డాయి. చలి తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. కొద్ది రోజులు మంచు దుప్పటి కప్పుకొని చలికాలంలో వాహనాల రాకపోకలకు అది కూడా కలిగింది. ఈ సంవత్సరం ఎండలు కూడా ఎక్కువగానే ఉంటాయని ప్రతి ఒక్కరు భావిస్తున్నారు. అధిక వర్షాలు కురిసినందున ఎండలు తక్కువగానే ఉంటాయని అనుకున్నప్పటికీ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే భూగర్భ జలం తగ్గుతూ వస్తుంది. గుర్తించిన అధికారులు నీటి సంరక్షణ చర్యలు కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. వ్యర్థపు నీరు వృధాగా పోకుండా ఉపాధి పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణము కొనసాగుతుంది. నీటి పొదుపుపై, సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఈ వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తు చర్యలను చేపట్టారు. ఉపాధి సిబ్బంది గుర్తించిన ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణము కొనసాగుతుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. జ్యూస్ షాపులో గ్రామాల్లో, మండల కేంద్రాల్లో, పట్టణాలలో కొత్తగా వెలుస్తున్నాయి. కొంతకాలంగా మూల పడ్డ జ్యూస్ దుకాణాలు తిరిగి తెరుస్తూ వివిధ రకాల జ్యూస్ అమ్ముతున్నారు. ఎండకు దాహాన్ని తీర్చుకునేందుకు ప్రజలు పండ్ల రసాలు తాగుతున్నారు. ఇదే అదునుగా చేసుకొని జ్యూస్ దుకాణాల యజమానులు ధరలను పెంచారు. అయినప్పటికీ జనం వెనకాడడం లేదు. ప్రధాన రహదారుల పక్కన కూడా పండ్ల రసాల దుకాణాలు దర్శనమిస్తున్నాయి. చలి కారణంగా రాత్రి వేళల్లో ప్రయాణించని జనం ప్రస్తుతం చలి తీవ్రత తగ్గడంతో రాత్రి సమయాల్లో ప్రయాణాలు చేస్తున్నారు. డే టైం ఎక్కువగానే ఉంటుంది. సాయంత్రం ఆరు గంటల తర్వాతే చీకటి పడుతుంది. పొద్దు నిలుస్తుంది. ఈ వేసవిలో వ్యవసాయరంగం విద్యుత్ వినియోగం తగ్గి గృహ రంగం విద్యుత్ వినియోగం పెరగనుంది. గృహాల్లో ఇంతవరకు జనం ఫ్రిజ్లు అంతగా ఉపయోగించలేదు. ఇక ఫ్రిజ్ లు కూడా ఉపయోగించనున్నారు. కొందరు కొత్త కూలర్లు, ఫ్రిజ్లు కొనుగోలు చేస్తున్నారు. సీజన్ ప్రారంభం కావడంతో వాటికి కూడా గిరాకీ పెరిగింది. చలికాలంలో వెచ్చదనాన్ని కోరుకున్న జనం ఎండాకాలంలో చల్లదనాన్ని కోరుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ సంవత్సరం వేసవిలో ఎండలు మండే అవకాశాలు మెండుగా కనిపిస్తు న్నాయి. వేసవిలో ఎండ దెబ్బ సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులు, డాక్టర్లు సూచిస్తున్నారు. ఈ వేసవిలో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతాయి. పనుల వద్ద కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు వైద్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు పలు సూచనలు కూడా చేస్తున్నారు. ఎండ తీవ్రత పెరగకముందే ఉపాధి కూలీలు పనులు పూర్తి చేసుకొని ఇంటి ముఖం పడుతున్నారు. ఎండ తీవ్రతను తట్టుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# వరంగల్ కోర్టుకు బాంబు బెదిరింపు

**కోర్టుకు మెయిల్ చేసిన అనాధికారిక వ్యక్తులు**
**తక్షణమే స్పందించిన సుబేదారి పోలీసులు**

వరంగల్ క్రైం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : వరంగల్ జిల్లా కోర్టు అధికారిక సైట్ కు అనాధికారిక వ్యక్తుల నుండి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. విషయం తెలుసుకున్న కోర్టు ఉన్నత న్యాయదికారి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఫిర్యాదు తీసుకున్న సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్ బిడి టీం ఆధ్వర్యంలో తనకీలు నిర్వహించారు. సుమారు రెండు గంటలు కోర్టు ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పోలీసులు ఆదేనంలోకి తీసుకుని జాగిలాలతో తనికీలు చేశారు. బాంబు లేదని నిర్ధారణ చేసుకున్నాకే న్యాయధికారులకు ఎలాంటి భయం లేదని బాంబు బెదిరింపు ప్రస్తుతం భయం లేదని తెలిపారు. కోర్టు మెయిల్ కు వచ్చిన మెసేజ్ ఎక్కడినుండి వచ్చింది ఎవరు చేశారు అనే కొనంలో విచారణ చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.



# సినీ ఫక్కీలో గంజాయి తరలింపు...

**అడ్డుకట్ట వేసిన పోలీసులు...**
**రూ.2.5 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం...**
**వెల్లడించిన జిల్లా ఎస్పీ**

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: విశ్వసనీయ సమాచారం మేరకు చుంచుపల్లి పోలీసులు, సీసీఎస్ పోలీసులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక ద్విచక్ర వాహనాన్ని, ఒక లారీని ఆపి తనిఖీలు చేపట్టడం జరిగింది. ఆర్జే 09 జీడీ 0686 నంబరు గల ఒక లారీ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వెళుతుండగా కంటైనర్ ను తనిఖీ చేయగా కొబ్బరి పీచు బండిల్స్ మధ్యలో కవర్ చేసి 16 బ్యాగుల్లో 408.185 కేజీల నిషేధిత గంజాయిని అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు తేలింది. దీని విలువ సుమారుగా రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు ఉంటుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరాలు వెల్లడించారు. పట్టుబడిన నలుగురు వ్యక్తులను విచారించగా చింతూరు నుండి 20 కేఎం దూరంలో అటవీ ప్రాంతంలోగంజాయిని కొబ్బరి పీచు బండిల్స్ వీంధ్యలో లోడ్ చేసుకుని ఇట్టి గంజాయిని కొనుగోలు చేసి కంటైనర్లో గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా చుంచుపల్లి పోలీసులు పట్టుకోవడం జరిగింది. తదుపరి విచారణలో ఇట్టి గంజాయిని కొనుగోలు చేసిన, అమ్మిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుంది. అరెస్ట్ అయినా వారిలో మహా రాష్ట్ర బీడ్ జిల్లా, గెవ్రాయి మండలం బెల్గావ్ గ్రామానికి చెందిన సూర్య వంశీ సంతోష్, ఉత్తరప్రదేశ్రాష్ట్రం (కంటైనర్ డ్రైవర్) సంభాల్జిల్లా, షాబాజ్పూర్కలాన్, పొక్నారా మాన్పూర్వాఠ్మాఫీ గ్రామానికి చెందిన మహమ్మద్ ఉమర్, దేబ్రత చక్రబర్తి (కలిమెల మండలం, మల్కాన్గిరి జిల్లా, (గంజాయిని రవాణా చేయడంలో సహకరిస్తున్న వ్యక్తి), నరత్తం రాయ్ (మన్యంకొండ గ్రామం,మోటు మండలం, మల్కాన్ గిరి జిల్లా ఒరిస్సా రాష్ట్రం. (గంజాయిని రావాణ చేయడంలో సహకరిస్తున్న వ్యక్తి) లు ఉన్నారు. వీరి వద్ద నుంచి 80 పాకెట్లలో ఉన్న 408.185 కేజులు, విలువ సుమారుగా రూ .2,04,09,250 ఉంటుందన్నారు. 2025 జనవరి నుండి ఇప్పటివరకు సుమారుగా 84 కేసులలో 33 కోట్ల 44 లక్షల రూపాయల విలువ గల 6688 కిలోల గంజాయిని జిల్లా పోలీసు లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా గంజాయి కేసులతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులపై పీడీయాక్టులను నమోదు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. మరో ముగ్గురికి సంబంధించిన ఆస్తులను కూడా జప్తు చేయడం జరిగిందని తెలిపారు. మరికొంతమందిపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు పోలీసులు జాబితాను సిద్ధం చేస్తున్నా రని తెలిపారు. ఈ గంజాయిని పట్టుకోవడంలో కృషి చేసిన కొత్తగూడెం సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బంది, చుంచుపల్లి ఎస్సైలు రవికుమార్, ఉమ, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్గా అంకిత్ పదవీ బాధ్యతలు స్వీకరణ

కొత్తగూడెం, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్గా అంకిత్ గురువారం సాయంత్రం 06:19 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ నూతన కలెక్టర్ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను నూతన కలెక్టర్కు పరిచయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా మరియు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, ప్రజాహితం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్కు భద్రాచలం పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది. జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ను ఇల్లందు క్రాస్ రోడ్లో గల సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద కొత్తగూడెం ఆర్డీవో మధు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఐడీఓసి కార్యాలయానికి చేరుకుని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## గీతాంజలి డిజి స్కూల్ అన్యువల్ డే



నర్సంపేట,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

పట్టణంలోని గీతాంజలి డిజి స్కూల్లో అన్యువల్ డే వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన రంగుల నృత్యాలు, భావోద్వేగాలతో నిండిన నాటికలు, మధుర గీతాలు ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్నాయి. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల కలలకు దిశ చూపడమే తమ విద్యా ప్రయాణం ఉద్దేశమని, భవిష్యత్ సమాజానికి బాధ్యతాయుత పౌరులను అందించడమే గీతాంజలి లక్ష్యమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నెక్కొండ, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

మండలంలోని గొల్లపెల్లి గ్రామానికి చెందిన మైలా వెంకన్న రజిత కూతురు అర్చన వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య,పార్టీ నాయకులు కొమ్ము రమేష్, యాదవ్,సూరం రాజి రెడ్డి,ధోనికేనా సారంగపాని గొల్ల పెల్లి గ్రామ సర్పంచ్ కుమార్ ,మాదాసురవి కారింగుల సురేష్ గౌడ్, దేవనబోయిన వీరభద్రం గోల్లపెల్లి మాజీ సర్పంచ్ వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల సదానందం బక్కి కుమార్, ధోనికనా రవి, సిరిపోతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు



చెన్నారావుపేట,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.పాఠశాలలో విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బుద్దులను నేర్పించారు.అనంతరం ఒక్క రోజు ఉపాధ్యాయులుగా ఉత్తమ పాఠాలు బోధించిన విద్యార్థులకు విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మేడి రమేష్, ఆరె రాజు, పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించకపోవడంతోనే ప్రమాదాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

వాహనదారులు జాగ్రత్తలు పాటించకపోవడంతోనే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని బచ్చన్నపేట ఎస్ఐ ఎస్.కే.హమీద్ సూచించారు. వాహనదారులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం బచ్చన్నపేట పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లు, ఇతర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతీఒక్క వాహనదారుడు హెల్మెట్‌ను తప్పకుండా ప్రయాణంలో ధరించాలని, మద్యంతాగి వాహనం నడిపితే జైలుశిక్ష తప్పదని, మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వకూడదని, ఇస్తే ప్రమాదం జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని, తల్లిదండ్రులకే, జరిమానాలు లేదా జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రయాణ వాహనదారులు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యోలా చేయాలి



దుగ్గొండి,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యోలా చేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా సిబ్బంది ఓపి ఫార్మసిస్టు గదిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయపాలన తప్పకుండా పాటించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యోలా చేయాలన్నారు.హెచ్‌పివి టీకాల కార్యక్రమం నిర్వహణ గూర్చి అడిగి తెలుసుకున్నారు.వందశాతం కార్యక్రమాలు చేయాలన్నారు.అనంతరం ఆశాకర్యకర్తలతో సమావేశం నిర్వహించారు.వేసవిలో ప్రజలకు వడదెబ్బలు తగులకుంగా జాగ్రత్తలు చెప్పాలన్నారు.సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, రాకేష్,పృధ్వీరాజ్, భరత్‌కుమార్, హెచ్ఈఓ సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్‌నర్సు సబిత, ఎల్‌టి స్వప్న, జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ పెద్ద మృతి పట్ల విచారం



చెన్నారావుపేట,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్ నగర్ కాలనీకి చెందిన గ్రామ పెద్ద బర్ల దేవదాస్ మృతి పట్ల నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. దేవదాసు అనారోగ్య కారణంతో గురువారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వారి స్వగృహానికి విచ్చేసి స్థానిక మండల నాయకులతో కలిసి మృతదేహం పై పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల ఇంచార్జి జక్క అశోక్, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య,మాజీ జడ్ పి కో ఆప్షన్ మహ్మద్ రఫీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, మాజీ సొసైటీ డైరెక్టర్ జెంగిలి రాజు,మండల పార్టీ కార్యదర్శి సాధు నర్సింగరావు, గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు నర్మెట సాంబయ్య, స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు పసునూరి యాకుబ్, శామ్యూల్ కొంకటి రవి, సింగిరెడ్డి అనిల్, సాధు రాజు, బారేపాక నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం: కేసునమోదు

గీసుగొండ ప్రభాతవార్త.



19.02.2026 రోజున ఆరూరి లక్ష్మి 56 సం: ఐదు అడుగుల ఎత్తు చామన ఛాయ కలిగి ఉంటుంది .తన కొడుకు తో మనస్పర్థలు రావడంతో తన తమ్ముడి ఇంటికి మొగిలిచర్లకు వచ్చినది. తెల్లవారు జామున ప్రతిపాకలోని తన కూతురు ఇంటికి వెళ్తున్నట్టు తన తమ్ముడికిచెప్పి బయలుదేరినది . అయితే ఆమె అక్కడికి వెళ్లలేదు . గల్లంతయినట్లు అనుకొని ఆ రోజు నుండి తన గురించి వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో తన కుటుంబ సభ్యులు ఈరోజు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సి ఐ విశ్వేశ్వర్ తెలిపినారు. అదే కాకుండాఆమె గురించి ఎటువంటి సమాచారం తెలిసిన గీసుగొండ పోలీస్ స్టేషన్‌ను తెలుపగలరని అన్నారు.

# నేరాలు-దారుణాలు

### గుర్తుతెలియని వాహనం ఢీ -విరిగిన విద్యుత్ స్తంభం

## -తృటిలో తప్పిన పెను ప్రమాదం

నల్లబెల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి విద్యుత్ స్తంభం విరిగి భారీ శబ్దం రావడంతో జనం భయాందోళనకు గురై విద్యుత్ అంతరాయం జరిగి తృటిలో తప్పిన పెను ప్రమాద సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి ఉన్నటువంటి విద్యుత్ స్తంభానికి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోవడంతో ఆ విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగిపోయి విద్యుత్తు తీగలుపై ఆనుకొని భారీ శబ్దం రావడంతో ఒక్కసారిగా స్థానికులు ఉలిక్కిపడ్డారు. సుమారు తెల్లవారుజాము మూడు గంటల ప్రాంతంలో జనసంచారం లేవకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ భారీ శబ్దంతో ఏదో విస్ఫుటం పేలింది అని భావించుకొని గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. దీంతో సుమారు ఎనిమిది గంటల పాటు సమీప ప్రజల గృహాల్లో విద్యుత్తు అంతరాయం వాటిల్లింది. విషయం తెలుసుకున్న విద్యుత్తు అధికారులు తక్షణమే స్పందించి కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి మళ్లీ విద్యుత్ కలెక్షన్లను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులను సిబ్బందిని అభినందించారు. ఈ సంఘటనతో సమీపాన ఉన్నటువంటి సుభద్ర ఎలక్ట్రికల్స్ అనే షాపు ముందు ఉన్న రేకులతోపాటు వివిధ సామాగ్రి దెబ్బతింది. మొత్తంగా పెను ప్రమాదం జరగకుండా ఎవరికి ఏ హాని కలగ పోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## పార్టీని మోసం చేసే వారిని సహించేది లేదు



చెన్నారావుపేట,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

పార్టీలో ఉంటూ పదవులు పొంది ఆపై వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ద్రోహులను ఉపేక్షించేది లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలోని పార్టీ కార్యాలయంలో గురువారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కంది శ్వేత మండల అధికార ప్రతినిధి కృష్ణ చైతన్య రెడ్డి మండల నాయకుడు మహేందర్ రెడ్డిలు పార్టీ గీత దాటి ద్రోహం చేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ముగ్గురిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. నేటి నుండి వీరికి వాటితో ఎలాంటి సంబంధం లేదన్నారు పార్టీలో ఉంటూ మోసం చేసే ఎవరికైనా ఇదే గతి పడుతుందన్నారు టిఆర్ఎస్ ఉద్యమాల పార్టీ అని అన్నారు వచ్చే శాసనసభ ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు నాయకులు ఎలాంటి అభద్రత భావానికి లోను కాకుండా ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపీపీ జక్కా అశోక్, కుండే మల్లయ్య, ఎండి రఫీ, సొమ్ము నాయక్, కుసుమ నరేందర్, రాసమాల సతీష్, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

నెక్కొండ,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

నెక్కొండ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు నెక్కొండ పోలీసు అట్టి ప్రదేశానికి వెళ్లగా అక్కడ ఏడుగురు వ్యక్తులు బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుచుండగా వారిని పట్టుకుని విచారించగా మడత గణేష్, కొడాలి అశోక్, కందుల రవీందర్, కక్కర్ల శ్రీధర్, కోమటి రాజేందర్, పెండ్యాల రాజు, మోటం చంద్రప్రకాష్ అనువారు బెట్టింగ్ పెట్టి పేకాటాడుచుండగా వారి వద్ద నుండి ఏడు సెల్ ఫోన్లు, ఒక మోటార్ బైక్ మరియు నగదు 4,540 రూపాయలు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని అట్టి వారిపై కేసు నమోదు చేసినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు.




# కాళేశ్వరంలో మారిన వారం సంత వేదిక

## పల్లె ప్రకృతి వనం

## వద్దే క్రయవిక్రయాలు

మహాదేవపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామ ప్రజలకు మరియు కూరగాయల, ఇతర వ్యాపారులకు గ్రామ పంచాయతీ కార్యాలయం కీలక విజ్ఞప్తి చేసింది. గ్రామంలో ప్రతి శనివారం నిర్వహించే అంగడి (వారం సంత) వేదికను తాత్కాలికంగా మారుస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

**ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా మార్పు...**

ఇప్పటివరకు ప్రతి శనివారం గ్రామపంచాయతీ కమాన్ రోడ్డు సమీపంలో ఈ సంతను నిర్వహిస్తున్నారు. అయితే, ప్రధాన రహదారి కావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. భక్తులు, స్థానిక ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో, ఈ నిర్ణయం తీసుకున్నట్లు పంచాయతీ ప్రతినిధులు తెలిపారు. పల్లె ప్రకృతి వనం ప్రస్తుతం ఉన్న పల్లె ప్రకృతి వనం ప్రాంతంలో ఈ వారం సంతను నిర్వహించాలని నిర్ణయించారు. అక్కడ ఉన్న నడకబాట స్థలంలో కూరగాయల దుకాణాలు మరియు ఇతర అంగడి షాపులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**ప్రజలు, వ్యాపారులు సహకరించాలి..**

గ్రామస్తులు, వినియోగదారులు మరియు వ్యాపారస్తులు ఈ మార్పును గమనించాలని అధికారులు కోరారు. శనివారం రోజున ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, క్రమశిక్షణతో నిర్దేశించిన స్థలంలోనే వ్యాపారాలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి, సౌకర్యానికి సహకరించాలని పంచాయతీ యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం

## రాపెల్లికోట సర్పంచ్ కళ్ళ గట్ట

మహాదేవపూర్ , ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందని రాపెల్లికోట సర్పంచ్ కళ్ళ గట్టయ్య అన్నారు. గురువారం రాపెల్లికోట గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గట్టయ్య మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత గూడు కల్పించాలనే ధ్యేయంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు కాటివేని రాజయ్య, కమిటీ సభ్యులు బట్టి దేవక్క, మోతే రాజయ్య పాల్గొన్నారు. అలాగే ప్రచార కమిటీ చైర్మన్ మోతే చంద్రయ్య, వార్డు సభ్యులు అట్టెం రాజు, దేవక్క, గురజాల బాలకృష్ణ, బట్టి శ్రీశైలం, కండెల రాజబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాత్రేవుల నవీన్, దేనవేన వెంకటస్వామిలతో పాటు కాంగ్రెస్ గ్రామ కమిటీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా సోదరీమణులు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రేమ్‌నగర్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

## కబడ్డీ, క్రికెట్ జట్లకు 42 జెర్సీల పంపిణీ

మహాముత్తారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



సెంటర్ ఫర్ ప్రోగ్రెసివ్ పాలిటిక్స్ అండ్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు కొర్ర ఆనంద్ నాయక్ ఆధ్వర్యంలో ప్రేమ్‌నగర్ గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా యువతకు కబడ్డీ మరియు క్రికెట్ జట్ల కోసం మొత్తం 42 జెర్సీలు (టిషర్టు) పంపిణీ చేశారు. ఆనంద్ నాయక్ సంకల్పం...యువతను ప్రజాసేవలో ముందుకుతీసి సందర్భంగా ఆనంద్ నాయక్ మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ ఐక్యత, సమానత్వం, ఆత్మగౌరవం మరియు ప్రజాసేవకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు మరియు సేవా భావం మనకు మార్గదర్శకమని, అదే స్ఫూర్తితో గ్రామ యువతను ఒకే దిశలో సమీకరించి ప్రజాసేవలో ముందుకు తీసుకెళ్లాలనే తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. సేవాలాల్ మహారాజ్ ఆలోచనలు నేటికీ జీవిస్తూనే ఉన్నాయని, వాటిని ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో హాజరై ఆనంద్ నాయక్ మరియు సెంటర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. గ్రామ అభివృద్ధి మరియు స్థానిక సమస్యల పరిష్కారానికి తాము పూర్తి సహకారం అందిస్తామని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ పెద్దలు మరియు యువత ఆనంద్ నాయక్ ని శాలువాతో సన్మానించి ఆయన చేస్తున్న ప్రజాసేవను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆనంద్ నాయక్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువత అందరికీ తమ సహకారం మరియు ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్, పోరం కార్యదర్శి రాజు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారాం నాయక్ పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి

## మిషన్ భగీరథ ట్యాంకులను పరిశీలించిన కాళేశ్వరం సర్పంచ్

## మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశం

## కాళేశ్వరం గ్రామంలో నీటి లీకేజీల అరికట్టడమే లక్ష్యం

## అధికారులతో కలిసి సర్పంచ్ క్షేత్రస్థాయి పర్యటన

మహాదేవపూర్ , ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం గ్రామంలో ప్రజలకు ఎటువంటి తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కాళేశ్వరం గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అధికారులతో కలిసి గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను మరియు పైపులైన్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో నీటి వృథాను అరికట్టడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. వాటర్ ట్యాంకుల వద్ద ఏవైనా లీకేజీలు ఉన్నా, పైపులైన్లకు మరమ్మతులు అవసరమున్నా యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్తులకు నిరంతరం సురక్షి తమైన తాగునీరు అందేలా చూడాలని, నిరక్ష ్యం వహించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఉపసర్పంచ్ చెమ్మల సుధీర్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, హెల్పర్లు శంకర్, బండి శ్రీను మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్ఐఎంసీ ప్రవేశ పరీక్షలో కాటారం విద్యార్థిని చిందం సౌమ్య ఘన విజయం

## డెహ్రాడూన్‌లోని ప్రతిష్టాత్మక రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ ఫలితాల్లో అసాధారణ ప్రతిభ

మలహర్ రావు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



డెహ్రాడూన్‌లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో చిట్యాల మండలం బొసింగ్ పల్లి గ్రామానికి చెందిన చిందం సౌమ్య క్వాలిఫై అయ్యారు. తెలంగాణ స్టేట్ విభాగంలో ఒక్క అమ్మాయి మాత్రమే పాస్ కావడం, దక్షి ణ భారత దేశం నుండి ఒకే ఒక అమ్మాయిగా ఈ కఠిన పరీక్షలో విజయం సాధించి అరుదైన రికార్డు సృష్టించారు. ప్రిన్సిపల్ కార్తీక్ రావు కీలక పాత్రసౌమ్య తల్లిదండ్రులు చిందం భాస్కర్ మరియు చిందం హసిని ఒక ప్రకటన విడుదల చేసి, కాటారం ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపల్ కార్తీక్ రావు పాత్రను ప్రశంసించారు. విద్యార్థిని ప్రతిభను గుర్తించి, ఆమె లక్ ్య సాధనకు పూర్తి సహకారం, మార్గదర్శకత్వం అందించారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మనీష్ కుమార్ మ్యాథ్స్ శిక్షణ పరీక్షలో అత్యంత క్లిష్టమైన గణితం విభాగంలో సౌమ్య విజయానికి మనీష్ కుమార్ మరియు లక్ ్య అకాడమీ శిక్షణ ప్రధాన కారణమని తల్లిదండ్రులు తెలిపారు. మనీష్ కుమార్ అందించిన లోతైన విశ్లేషణ, షార్ట్‌కట్ మెథడ్స్‌తో సౌమ్య ఈ ఘనత సాధించారు. ఈ శిక్షణే ఆమె సత్తా చాటడానికి మూలం. భవిష్యత్ లక్ష్యాలుభవిష్యత్తులో ఇండియన్ ఆర్మీలో ఉన్నత అధికారిగా దేశానికి సేవ చేయడమే తన ధ్యేయమని సౌమ్య ధీమాగా ప్రకటించారు. జాతీయ స్థాయి పోటీలో కాటారం ప్రాంతానికి కీర్తి తెచ్చిన సౌమ్యను, ఆమెకు అండగా నిలిచిన ప్రిన్సిపల్ కార్తీక్ రావు, మనీష్ కుమార్ సార్‌లను పలువురు ప్రముఖులు ఘనంగా అభినందించారు.

# చింతకాని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం

కాటారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



చిన్నారుల విద్యాభ్యాసానికి తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రాలేనని నిరూపిస్తూ, కాటారం మండలం చింతకాని గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో అక్షరాభ్యాస కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. వివరాల్లోకి వెళ్తే..చింతకాని గ్రామంలోని ఒకటి, రెండు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి అంగన్వాడీ కేంద్రం టీచర్ జునోతుల నిరంజనమ్మ ఆధ్వర్యంలో ఈ వేడుకను శాస్త్రోక్తంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దూలం వాణి రవి గౌడ్ దంపతుల కుమార్తె దూలం శ్రీహ, అలాగే ఒడేల రాజబాపు ఉష దంపతుల రెండో కుమార్తె శ్రీఆన్సీలకు ఘనంగా అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారుల చేత పలకపై మొదటి అక్షరాన్ని దిద్దించి, విద్యా రంగంలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి...ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ నిరంజనమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సకాలంలో అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, అంగన్వాడీ సహాయకురాలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని నారాయణపురం గ్రామంలో బిచ్చల పోచయ్య కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ స్వప్న శ్రీనివాస్ ఆర్థికసాయం అందజేశారు. నారాయణపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన బిచ్చల పోచయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం, 50కిలోల బియ్యాన్ని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మహబూబ్, ఉపాధ్యక్షుడు ఉపచారి, వార్డు మెంబర్లు జంగిట్ సుధాకర్, జంగిట్ సురేష్, లాస్య శ్రీకాంత్, ఇండ్ల మల్లేష్, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది ఉన్నతపాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



రఘునాథపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని వెల్ది ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యాలతో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ పరిపాలన దినోత్సవ డి.ప్రణవి, ఆర్.సంధ్య, కే.శ్రావ్య, వివిధ హోదా భాద్యతలు చక్కగా నిర్వహించారు. అదేవిధంగా మిగత విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రఘునందన్ రెడ్డి, బి.మనోహార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్



నర్మెట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

నర్మెట మండలం ఆగాపేట లో బొడ్డు శేషవ్వ మరణించగా విషయం తెలుసుకున్న గ్రామసర్పంచ్ డా.పగిడిపాటి రాజు, ఉపసర్పంచ్ సొక్కం అనిల్‌కుమార్ శేషవ్వ భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మృతదేహం భద్రపరచడానికి ఫ్రీజర్‌ను అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కందుల శ్వేతా సుధాకర్, గౌరబోయిన కళ్యాణి రాజు, నక్క సుధాకర్, రాజబోయిన జహంగీర్, వల్లంపట్ల చిరంజీవి, కూకట్ల శ్రీవాణి శ్రీకాంత్, బుడ్డ సునీత బిఆర్ఎస్ అధ్యక్షులు మెడబోయిన రాజు, బిజెపి అధ్యక్షులు నక్క సంపత్, గ్రామపెద్దలు మార్క నారాయణ, మార్క వెంకటేశం, మాజీ ఎంపిటిసి బుడ్డా స్నేహలత భాస్కర్, గోగు గట్టయ్య యువకులు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా 18వ వార్షికోత్సవ ఉత్సవాలు

తల్లాడ ప్రభాతవార్త



మండలంలోని అన్నారు లోని షిరిడి సాయిబాబా 18వ వార్షికోత్సవ కార్యక్రమాలు మూడు రోజుల పాటు ఆలయ కమిటీ వారు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటల నుండి హారతి పలు కార్యక్రమాలు పూజలు మధ్యాహ్నం అన్నదానం ఒంటి గంటకు సాయంత్రం 9 గంటలకు స్వామివారికి హారతి ఇస్తూ భక్తులను పూజా కార్యక్రమంల్లో పాల్గొన్న భక్తులు భజనలతో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ పరీక్షలు - డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి

జనగామ టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

జనగామ జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడీయట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ద్వితీయ సంవత్సరం జనరల్ 3091మంది విద్యార్థులకు గాను 36మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3055 (98.83శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 908మంది విద్యార్థుల హాజరుకు గాను 40మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 868 (95.59శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 3999మంది విద్యార్థులకు గాను 76మంది విద్యార్థులు గైర్హాజరు కాగా మొత్తం 3923 (98.09శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్ సభ్యులు కె.సునంద, వి.శేఖర్, నర్మెటలోని పరీక్షాకేంద్రాన్ని సందర్శించారని, ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించినట్లు తెలిపారు. అదేవిధంగా బోర్డ్ అబ్జర్వర్‌లు పాలకుర్తి, కొడకండ్ల పరీక్షాకేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. ద్వితీయసంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

## దేశాయితండా సమీపంలో ఘోరప్రమాదం - రిజర్వాయర్‌లోకి దూసుకెళ్లిన కారు

### - ప్రమాదంలో యువకుడి మృతి.. మరొకరికి గాయాలు



చిల్పూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి చిల్పూర్ మండలం దేశాయితండావైపు వెళ్లుతున్న షిఫ్ట్‌కారు అదుపుతప్పి రిజర్వాయర్‌లోకి దూసుకెళ్లిన ఘటనలో భూక్య పవన్ అనే యువకుడు మృతిచెందగా మరో యువకుడికి తీవ్రగాయాలు అయిన సంఘటన గురువారం నెలకొంది. సంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం... స్టేషన్‌ఘన్‌పూర్‌నుంచి దేశాయితండావైపు వెళ్లుతున్న షిఫ్ట్‌కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి రిజర్వాయర్‌లోకి దూసుకెళ్లినట్లు తెలిపారు. ప్రమాద సమయంలో కారు అద్దాలు పగలడంతో కారులో ఉన్న ధరావత్ చరణ్ (18) కారునుంచి తీవ్రగాయాలతో బయటపడి అపస్మారక స్థితిలో ఉండగా స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా, కారు నడుపుతున్న భూక్య పవన్ ఆచూకి లభించకపోవడంతో ఎస్ఐ రాజేష్ పోలీసు సిబ్బందితో ఘటన స్థలంలోని రిజర్వాయర్‌లో గాలింపుచర్యలు చేపట్టగా పవన్ మృతదేహం లభ్యమైందన్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు కాగా, ఘటనకు సంబంధించి పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఐతే ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది.

## చెరబండ రాజు నగర వాసులకి న్యాయం చేయాలి -ప్రజావేదిక చైర్మన్ డా.తిరునహరి శేషు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

భద్రకాళి అమ్మవారి మాడవీధుల నిర్మాణం కోసం దశాబ్దాలుగా స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న చెరబండ రాజు నగరవాసులను ఖాళీ చేయించే ప్రయత్నాలు చేయటం ఎంతవరకు సమంజసమని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రశ్నించారు. గతంలో అనేక సందర్భాలలో ఆ కాలనీని అధికారులు ఖాళీ చేయించటానికి చేసిన ప్రయత్నాలను హైకోర్టు స్టే ఆర్డర్ ద్వారా రక్షణ కల్పించటం జరిగిందని తెలియజేశారు. పేదలు దళితుల ఇళ్లకూల్చివేయకుండా డాక్టర్ తిరుణహరి శేషు అడ్వకేట్ బూర రమేష్ లు హైకోర్టు నుండి స్టే ఆర్డర్స్ తీసుకొచ్చి చెరబండ రాజునగర వాసులకి సహాయంగా నిలబడ్డామని తెలిపారు. పార్టీలు నాయకులు రాజకీయం చేయకుండా ఆ నగర్ ని రక్షించే చర్యలు చేపట్టడంతో పాటు ఆనగర ప్రజల డిమాండ్‌లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## వైరా మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన దూపాటి



తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఇటీవల వైరా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన కాపా చంద్రకళను వైరా మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ దుపాటి భద్రరాజు, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఎక్కిరాల సుదర్శన్ సన్మానించారు. గురువారం మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి ఆమెకు శుభాకాంక్షలు కూడా అందజేశారు.

## పురుగుమందు సేవించి చికిత్స పొందుతూ మహిళ మృతి

దుమ్ముగూడెం . ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండల పరిధిలోని చత్తీస్గఢ్ సరిహద్దు గ్రామమైన గద్దమడుగు గ్రామానికి చెందిన కారం దేవమ్మ (30) అనే మహిళ పురుగుమందు సేవించి చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది మృతురాలు దేవమ్మకు ముగ్గురు పిల్లలు ఉన్నారు మద్యానికి బానిసై పిల్లలను సరిగా పట్టించుకోకపోవడంపై భర్త ఇరమయ్య మందలించాడు దీంతో ఈ నెల 23వ తేదీన భర్త ఇంట్లో లేని సమయంలో పురుగుమందు సేవించింది అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను బంధువులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం తరలించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది మృతురాలి సోదరి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నిబంధనల ఉల్లంఘనతో రోడ్డు ప్రమాదాలు



కారేపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

రోడ్డు నిబంధనలు వాహనదారులు ఉల్లంఘించడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు నిబంధనలు పాటిస్తూ.. సురక్షితమైన ప్రయాణం సాగించాలి కారేపల్లి ఎస్ఐ బి గోపి అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రెండోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో గురువారం నిర్వహించి ఆటో డ్రైవర్లకు,వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ జిల్లాలో దృష్టి సారించిందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. ‘అరైవ్ అలైవ్’ ఒక ఉద్యమంగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**మంత్రి సీతక్క.**

**పుష్కరాల అభివృద్ధి పనులకు సిద్ధం కావాలి.**








**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేసవి కాలంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. వనదేవతల సన్నిధిలో మంత్రి సీతక్క. గురువారం మేడారం సమ్మక్క సారలమ్మ దేవస్థానం ను సందర్శించిన మంత్రి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వ హించారు. మేడారం మాస్టర్ ప్లాన్, జంపన్న వాగు అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పుష్కరాల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. జిల్లాలో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులతో గృహప్రవేశాలు నిర్వహించాలని, పూర్తయిన ఇండ్లకు బకాయిలను వెంటనే చెల్లించాలని మంత్రి సూచించారు. ప్రజల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు పకడ్బందీగా వినియోగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మేడారం అభివృద్ధికి శాశ్వత ప్రణాళిక రూపొందించాలని, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేలా గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యాంల నిర్మాణానికి సర్వే చేపట్టి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులకు సిద్ధం కావాలని అధికారులకు ఆదేశాలు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలు ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పుష్కర ఘాట్ల వద్ద పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఘాట్ల వద్ద మెట్లు, హైమాస్ లైట్లు, రహదారుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎన్ఆర్ఈజీఎస్ పనులను పెంచి గ్రామాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మేడారంలోని హరిత హోటల్ లో 25 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## ములుగు వార్త

# ఉద్యోగులకు వరంగా భీమా పథకాలు

**మంత్రి సీతక్కకు గెజిటెడ్ అధికారుల ఘన సన్మానం.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా నేతలు రాష్ట్ర మంత్రి సీతక్క ను ఘనంగా సన్మానించారు. మేడారంలో జరిగిన కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించిందని పేర్కొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపజేయడం, ఆరోగ్య భీమా పథకానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. 1998 వ్యాధులకు నగదు రహిత వైద్యం అందించే అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సంపత్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. ఉద్యోగుల పక్షాన ప్రభుత్వం నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే మంత్రి సీతక్క చేతుల మీదుగా మహిళా దినోత్సవ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏం సంపత్ రావు గారితో పాటు సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, రాష్ట్ర జిల్లా నాయకులు ప్రకాష్ రెడ్డి, కే కొమరయ్య, దీప రెడ్డి, ఎం రాజు, రఫిక్ రాజేశ్వరరావు, డి రాజు ,ప్రేమలత ,సునీత, రహీం అహ్మద్, యశ్వంత్, దేవేందర్ రావు మొదలగు నాయకులు, గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు

# రుణ లక్ష్యాలు అధిగమించాలి

**పేదల అభివృద్ధికి బ్యాంకులు ముందుకు రావాలన్న**

**అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) సి. హెచ్. మహేందర్ జి.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి. హెచ్. మహేందర్ జి బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యతనిస్తూ నిరుపేద కుటుంబాలకు రుణాలు అందించి ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని కోరారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పేదలకు బ్యాంకు రుణాలపై చైతన్యం కల్పించాలని సూచించారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించేందుకు కొత్త ఖాతాలు తెరవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా 60 సంవత్సరాలు నిండిన మహిళలతో ఏర్పడుతున్న సంఘాలకు రుణ సౌకర్యాలు కల్పించడంలో బ్యాంకులు చొరవ చూపాలని కోరారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం ప్రభుత్వ పథకాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని సూచించారు. చిన్న తరహా పరిశ్రమలు స్థాపించేందుకు బ్యాంకులు సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, బ్యాంకు అధికారులు కలిసి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి వెండి శివలింగం బహుకరణ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప) వారికి 371 గ్రాముల వెండి శివలింగం బహుకరించారు. భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన లలిత జ్యువెలర్స్ యజమాని అయిన తక్కెళ్ళపల్లి చక్రధరచారి చంద్రిక ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి వెండి శివలింగం బహుకరించినట్లు దేవాలయం ప్రధాన పూజారి కోమల్లపల్లి హరీష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా చక్రధరచారి దంపతులతో స్వామివారికి అభిషేకం చేయించి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు అందించారు. స్వామి వారి శేష వస్త్రాలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూజారులు దేవదాయ శాఖ సిబ్బంది సంతోష్, రత్నకుమారి పాల్గొన్నారు.

# బరితెగించిన సామ్రాజ్యవాదంపై పోరాడాలి.

**ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి..**

**సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్యకర్తలు అందరూ ఉద్యమాలను ఉధృతపరచాలని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు. గురువారం సిపిఎం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బరితెగించిన సామ్రాజ్యవాదం అనే అంశంపై సెమినార్ జరిగింది ఏ సెమినార్కు ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదం అనుకూల విధానాలు అవలంబిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తుందని ఆరోపించారు. అమెరికాతో ఇటీవల చేసుకున్న పారిశ్రామిక వ్యవసాయ ఒప్పందాలు వలన దేశానికి తీరం నష్టం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు అమెరికా నుండి దిగుమతి చేసుకోవడం కోసం ప్రభుత్వం దిగుమతి సుంకాలను ఎత్తివేసిందని అన్నారు. దీని ద్వారా దేశంలో రైతులు పండించే ధాన్యానికి గిట్టుబాటు ధర ఉండదని పత్తి మిర్చి జొన్నలు అపరాలు విదేశాల నుండి మన దేశానికి వస్తాయని తెలిపారు. రష్యా నుండి ఆయిల్ బ్యారెల్ ధర 55 డాలర్లకు దిగుమతి చేసుకుంటే నేడు 66 డాలర్లకు దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు దీని ద్వారా దేశ సంపద లక్షల కోట్లు అమెరికాకి దోసి పెట్టుతుందని తెలిపారు. దేశంలో విద్యుత్ సవరణ చట్టం, విత్తన చట్టం, ప్రజలకి తీరని నష్టమని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని జవసత్వాలు లేకుండా చేశారని అన్నారు. కార్మికుల హక్కులు కాలరాచారని, కనీస వేతన చట్టం, కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా చేశారని పేర్కొన్నారు. ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్యం చేసి పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి పొదిల చిట్టిబాబు గొంది రాజేష్ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, గుండు రామస్వామి, కోటి కృష్ణారావు, గోపిశెట్టి ఐలయ్య, కందుల రాజేశ్వరి, మారబోయిన సారయ్య, శ్రీరామోజు సువర్ణ, గొర్ల శ్రీనివాస్, యానాల ధర్మారెడ్డి కళ్లెం నారాయణ, , కమల, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుల దురంకార అంతకులను కఠినంగా శిక్షించాలి

ఐద్వా, కెవిపిఎస్, డిమాండ్.

**గోవిందరావుపేట: ప్రభాతవార్త.** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో రెండు నెలల పసికందును హత్య చేసిన అంతకులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గొంది దేవేంద్రలు డిమాండ్ చేశారు. గురువారం కెవిపిఎస్ ఐద్వా ఆధ్వర్యంలో పసర చౌరస్తాలో పసిపాప హంతకులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారి పై మానవహారం నిర్వహించారు అనంతరం అంబాల మురళి, దేవేంద్ర మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం కుమ్మెర గ్రామంలో రజకులు గుడిలోకి వెళ్లడం కోసం ప్రయత్నించగా అడ్డగించి వారిపై దౌర్జన్యం చేసిన శ్రీనివాసరెడ్డి తుకారాం రెడ్డి లను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు నెలల పసిపాపని కాల్తో తన్ని హత్యకు పాల్పడడాన్నీ తీవ్రంగా ఖండించారు. వారిపై హత్య నేరం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కులం పేరుతో దూషించడం హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.వారిని అరెస్టు చేయాల్సిన పోలీసు అధికారులు అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తూ అధికార దురహంకారంతో చట్టాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను తక్షణమే



అరెస్టు చేసి శిక్షించాలని లేనట్లయితే తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు . ఈ అంశంపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకురాలు కందుల రాజేశ్వరి, శ్రీరామోజు సువర్ణ, మంచాల కవిత,జిమ్మా వరలక్ష్మి, సమ్మక్క,కౌసల్య సంకినేని రాజేశ్వరి,సుగుణమ్మ, మచ్చ సువర్ణ, లోలగొట్టు రజిత, కమల,సమ్మక్క, నాగేశ్వరమ్మ,చేరాలు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు బుద్ది చెప్పిన మారని బీఆర్ఎస్ నాయకుల తీరు

**మంగపేట ఫిబ్రవరి26, ప్రభాతవార్త.**

స్వార్ధ రాజకీయాలు చేసేది ముమ్మాటికీ మీ పార్టీ కదా పదేండ్ల లలో ములుగు నియోజకవర్గం కు ఎం చేశారో చెప్పండి. అభివృద్ధి అంటే అర్ధం తెలియని నాయకులు మీరు నియంత బీఆర్ఎస్ పార్టీ అధికారం లో వున్నప్పుడు ఎన్ని ఇసుక క్వారీ లు నడిపి దందాలు చేసింది మీరు కదా? ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత ఇప్పుడు ఎన్ని క్వారీ లు నడుస్తున్నాయో తెలుసా జ్యోతక్క అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య విమర్శించారు. కమిషన్ లకు కేరఫ్ అడ్రస్ మీ పార్టీ కదా మా సీతక్క చొరవ అభివృద్ధి పరుగులు పెడుతున్న మాట వాస్తవం కాదా అని పేర్కొన్నారు. అభివృద్ధి నీ చూసి అందులో భాగస్వామ్యం అవ్వాలి అని పార్టీ చేరితే తప్పుడు విమర్శలు చేయడం పద్ధతి కాదని నిన్న మీరు పెట్టిన ప్రెస్ మీట్ లో నీ పక్కన కూర్చొని వున్నా అయన కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన వ్యక్తి కాదా? అని సోమయ్య ప్రశ్నించారు. గురువారం రోజున ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రం లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడారు. నిన్నటి రోజు ప్రింట్ మీడియా వేదిక గా కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం లో అబద్దాలతో ప్రచారం చేస్తూ ప్రెస్ మీట్ పెట్టిన మాజీ జడ్పీ చైర్మన్ నాగజ్యోతి వాక్యాల పట్ల ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని హితాబోధ చేస్తూ, స్వార్ధ రాజకీయలకు కేరఫ్ అడ్రస్ మీ



పార్టీ అనేది రాష్ట్ర ప్రజలకు తెలుసు అని మరొక్కసారి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అనేది నిన్ననో, మొన్ననో పుట్టిన మీలాంటి ప్రాంతీయ పార్టీ కాదు అనే విషయాన్ని నాగజ్యోతి గుర్తుకుపెట్టుకోవాలి అని అదేవిధంగా దేశానికి స్వతంత్రన్ని తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ స్వార్ధ రాజకీయలు ఎన్నడూ చేయలేదు అని ఆలా చేయాల్సి వస్తే అపోజిషన్ లీడర్ గా ఇప్పుడు వున్నా రాహుల్ గాంధీ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో వున్నప్పుడే ప్రధాన మంత్రి అయ్యేవారు అని స్వార్ధం గా రాజకీయం చేసేది కుట్రలతో రాజకీయం చేసేది కేవలం ఒక్క బీఆర్ఎస్ పార్టీ కే సాధ్యం అని అధికారం తో ప్రజా సొమ్ము దుర్వినియోగం చేస్తూ కోట్ల రూపాయలు కూడబెట్టిన కల్వకుంట్ల కుటుంబ పాలనా లో విరక్తి చెందే ప్రజా తీర్పు తో ప్రజా పాలనా లో రాష్ట్ర అభివృద్ధి బ్రహ్మాండం గా కొనసాగుతున్నది అని అదేవిధంగా మంత్రి సీతక్క చొరవ ములుగు నియోజకవర్గం లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నాం అదేవిధంగా మంగపేట కోట్ల రూపాయలతో ఎస్సి సబ్ ప్లాన్, ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్, జండ్రల్ ఫండ్ లతో ఊరురా వాడ వాడన కొన్ని వందల కోట్ల తో సీసీ రోడ్ల నిర్మాణలు, దేవాలయం నిర్మాణం లు, స్కూల్ నిర్మాణం మరమ్మత్తులు, ఇలా చెప్పుకుంటూ పోతే పదేండ్ల లో మీ పార్టీ చేసింది గోరంతా కాంగ్రెస్ పార్టీ చేసింది కొండంత పదేండ్ల లో ఋణమాఫీ ఎన్నడూ అయినా చేశారా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఏకకాలం లో రెండు లక్షల రూపాయలు ఋణమాఫీ, ఆడబిడ్డ లకు రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం, రూపాయలు 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, క్వింటా కు రూపాయలు 500 బోనస్, ఏటూరునాగారం కు బస్ డిపో, ములుగు కు ఆధునికత తో బస్ స్టాండ్ నిర్మాణం, మల్లంపల్లి నూతన మండలం, ములుగు మున్సిపాలిటీ, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో అభివృద్ధి లో ముందుకు వెళ్తున్నవి చూసి ఆ అభివృద్ధి లో భాగం అయ్యి ప్రజాసేవ లో మరింత ముందుకు వెళ్ళాలి అని కాంగ్రెస్ పార్టీ సిద్ధంతం నచ్చి పార్టీ లో జాయిన్ అయ్యారు అంతే కానీ ఎవరిని ఒత్తిడి చేసి చేర్చుకునే దిగజారుడు రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చెయ్యదు అని తెలియజేస్తూ నిన్న మీ పక్కన కూర్చున్న వ్యక్తి నీ చిన్నతనం లో ఏ పార్టీ లో వున్నారో తెలుసుకో నాగ జ్యోతి నిన్న మొన్న జరిగిన ఎన్నికల్లో కనీసం నువ్ పుట్టిన ఊర్లో అత్తగారి ఊర్లో మీ పార్టీ నాయకులను గెలిపించుకొని మీరు మా సీతక్క నీ విమర్శలు చేసే స్థాయి కాదమ్మ కాంగ్రెస్ పార్టీ పైన పూర్తి విశ్వాసం విశ్వాసనీయత వుంది కాబట్టే ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ అదరిస్తూ ఆశీర్వదిస్తూన్నారు తప్పుడు ప్రకటనలు చేయడం మానుకోవాలి అని ఈ సందర్బంగా గుమ్మడి సోమయ్య తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనం నుండి జనంలోకి శ్రీ సడలమ్మ (సమ్మక్క సారక్క)లు

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** రాఘవపట్నం గ్రామంలో గత పూర్వం నుంచి కంఠం వంశిస్థులు( 80) సంవత్సరాలుగా, శ్రీ సడలమ్మ (సమ్మక్క సారలమ్మ) జాతర గత రెండు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం ప్రధాన పూజారి కంఠం సమ్మయ్య కంఠం వంశీయులు, వడ్డే వాసం సమ్మయ్య, గ్రామ పెద్దలు గ్రామస్తులు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున అడవికి వెళ్లి వనం నుండి సడలమ్మ తల్లిని తీసుకుని రాత్రి ఏడు గంటల 25 నిమిషాల సమయానికి గద్దె పై ప్రతిష్టించారు. మండలంలోని సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శకులు ఈ కార్యక్రమానికి హాజరుకాక అశేష జనవాహిని మధ్య ప్రధాన ఘట్టమైన అమ్మవారిని గద్దపై ప్రతిష్టించే కార్యక్రమం సాయంత్రం తో పూర్తి అయ్యింది. శుక్రవారం మొక్కులు చెల్లించే కార్యక్రమం ఉంటుంది. మొక్కులు చెల్లించే కార్యక్రమానికి



జిల్లా నలుమూలల నుండి సందర్శకులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది సందర్శకుల స్థాయికి తగ్గట్టుగా పంచాయతీ సర్పంచ్ రామ్మోహన్ యువతకు టీ షర్ట్ లు పంపిణీ చేశారు. మరియు పాలకమండలి సభ్యులు కార్యదర్శి సారయ్య ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అల్లర్లు తలెత్తకుండా పసర ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. శనివారం దేవత తిరిగి వన ప్రవేశ కార్యక్రమం ఉంటుంది. దీనితో జాతర పూర్తవుతుందని కంట్నే వంశీయులు తెలుపుతున్నారు




# మల్లంపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కుసుమ సునీత నియామకం

మల్లంపల్లి, ప్రభాతవార్త:



ములుగు జిల్లా మల్లంపల్లి మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కుసుమ సునీతని నియమించారు. తాడ్వాయి మండలంలోని మేడారం హరిత హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దల నాగమణి కుసుమ సునీతకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మద్దల నాగమణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం వంటి పథకాలతో పాటు, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని మహిళా కాంగ్రెస్ నాయకులకు సూచించారు. అలాగే రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేక కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య సునీల్, ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు (4వ వార్డు కౌన్సిలర్) గుంటోజు పావని, ఏటూరు నాగారం బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గీకురు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు సర్పంచ్ వినతిపత్రం అందజేత

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 26:** ఎటూర్ నాగారం మండల కేంద్రంలోని ఓడగుడెం వద్ద గల జంపన్న వాగు పై బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలని కోరుతూ తాడ్వాయి మండల కేంద్రంలో పర్యటిస్తున్న రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ను ఏటూరు



నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత గురువారం వినతి పత్రం అందజేశారు కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూవర్షాకాలంలో జంపన్న వాగు పొంగి ప్రవహించడం రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , బ్రిడ్జి నిర్మాణంతో రవాణా సౌకర్యం కూడా మెరుగుపడుతుందని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు .సర్పంచ్ విన్నపంపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు.

# అభివృద్ధి ఫైల్ సీతక్కకు అందించిన మల్లూరు ఈవో.

**మంగపేట ఫిబ్రవరి26, ప్రభాతవార్త.** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నర్సింహా స్వామి ఆలయ ఈఓ గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్కను మేడారంలో కలసి శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం మల్లూరు పుష్కర ఘాట్ కి సంబంధించిన అభివృద్ధి ఫైలు అందించడం జరిగినది గత మూడు రోజుల కింద మంత్రి వర్యులు శ్రీమతి దానసరి అనసూయ సీతక్కని హైదరాబాదులోని వారి నివాసంలో కలసి ఆలయ అభివృద్ధి కి సహకారం చేయవలసిన కోరగా వెంటనే ఆలయానికి సంబంధించిన డెవలప్మెంట్ వర్క్ సంబంధించి ప్లాంట్స్ అండ్ ఎస్టిమేషన్ వేపియవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించారు గురువారం ఆలయ అభివృద్ధికి సంబంధించి ప్లాంట్స్ అండ్ ఎస్టిమేషన్స్ వేపించిన అభివృద్ధి ఫైలు మంత్రికి అప్పగించడం జరిగినది.

# శిక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**సెర్ప్ ఏపీ డి.బొజ్జ వెంకటేశ్వర్లు.**

**కాజీపేట్ ఫిబ్రవరి26(ప్రభాత వార్త)**

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సీసీలు) పేద మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి కి నాణ్యత ప్రమాణాలతో కూడిన సేవలందించుటకు శిక్షణ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని హన్మకొండ సి.ఈ.ఆర్.పి, డిఆర్డిఏ ఏపీ డి.బొజ్జ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కాజీపేట బాల వికాసభవన్ లో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశానుసారం గత నాలుగు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సెర్ప్ పనిచేస్తున్న సీసీ లకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి అంశాలపైన రిఫ్రెష్మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళా సంక్షేమ ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను నిర్దేశించిన గడువులో పూర్తి చేయుటకు కృషి చేయాలని సీసీలను కోరారు. అర్హత గల సంఘాలన్నింటికీ సకాలంలో రుణాలు ఇప్పించి 100 రికవరీ చేయుటకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం రెండు రోజులపాటు శిక్షణ పూర్తి



చేసుకున్న సర్టిఫికెట్ ప్రధానం తో పాటు వాటర్ బాటిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రతినిధి బ్యాంకు లింకేజీ డీపీఎం, దామోదర్, అనిత ఐబీడీపీఎం దయాకర్ ఏపీఎంలు మహేందర్ జయసుధ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సీసీలు గోలి కొమురయ్య లవ కుమార్, రవీందర్ సుజాత సుమలత శోభ శ్యామ్ ఏలియా వీరారెడ్డి విజయలక్ష్మి ్ర నాగేష్ ప్రభాకర్ ములుగు జనగాం మహబూబాబాద్ భూపాలపల్లి వరంగల్ హనుమకొండ జిల్లాల సీసీలు బ్యాంకు లింకేజీ విభాగం అడ్మిన్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరి భాయ్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్న డాక్టర్ జె బి రాజు

**ఫిబ్రవరి 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 35 వ ఈశ్వరి బాయ్ వర్ధంతి కార్యక్రమంలో డాక్టర్ జే బి రాజు ఈశ్వరీబాయి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు డాక్టర్ జేబీ రాజు అందుకున్న సందర్భంగా ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ , కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి , రాష్ట్ర కమిటీ మెంబర్ బట్టు స్వామి , వరంగల్ రీజనల్ కమిటీ కార్యదర్శి ఆర్కే స్వామి తదితరులు డాక్టర్ జై బి రాజు ఈశ్వరి బాయ్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని అవార్డు స్వీకరణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ జే బి రాజు ఆల్ ఇండియన్ సర్వీస్ ఐ.ఐ.ఎస్ (ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ )సర్వీస్ లో తన పదవి విరమణ చేసి తన జీవితం మొత్తం బడుగు బలహీన వర్గాల ఉన్నతికి సేవలు అందించి అందిస్తూ ఎన్నో అవార్డులను స్వీకరించినారు అని అని అన్నారు. గడ్డం తిరుపతి (కరీంనగర్ జోనల్ కన్వీనర్ )మాట్లాడుతూ డాక్టర్ జై బి రాజు గతంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో తన పేరును నమోదు చేసుకోవడం జరిగింది అని అన్నారు ( 14 గంటలు అంబేద్కర్ ఐడియాలజీ పై సుదీర్ఘ సామాజిక ఉద్యమ ఉపన్యాసాన్ని ఇచ్చినందుకు )



అంతే కాకుండా మార్వలెస్ అవార్డు ఆస్ట్రేలియా గవర్నమెంట్ నుండి గతంలో స్వీకరించడం జరిగింది అని అన్నారు. 90 సంవత్సరాల పైబడిన వయసు కలిగి ఉన్నప్పటికీ సామాజిక ఉద్యమ స్ఫూర్తితో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల కొమురయ్య , లాలయ్య , ప్రభాకర్ పలు జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## వేలేరు ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 22 లక్షలు మంజూరు

**ధర్మసాగర్ /వేలేరు ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త ):**



వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.22 లక్షలు మంజూరయ్యాయి. మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో నిధులు అందగా, సర్పంచ్ బిల్లా యాదగిరి గురువారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శాలపల్లె సర్పంచ్ కూరపాటి అశోక్ లోక్యతండా సర్పంచ్ సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంపత్ ఉపసర్పంచ్ శ్రీకర్ మాజీ సర్పంచ్ మాధవరెడ్డి మండల ఏపీఓ పీఆర్ఏఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు వార్డు సభ్యులు ప్రశాంత్ ప్రవళిక చైతన్య సురేష్ సునీలు గ్రామ పెద్దలు సంపత్ అశోక్ సంపత్ రెడ్డి సంపత్ రాజయ్య భాస్కర్ ఉపాధ్యాయులు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు

## కల్తీ, కాలం చెల్లిన ఐస్ క్రీమ్ ఉత్పత్తులపై టాస్క్ ఫోర్స్ కొరడ

**కాజీపేట్ ఫిబ్రవరి26(ప్రభాత వార్త)**



ఖాజీపేట, విష్ణుపురి కాలనీలోని కిరణ్ ఐస్ క్రీమ్ డిస్ట్రిబ్యూటర్ లో ఫుడ్ సేఫ్టీ నియమాలు పాటించకుండా, తయారీ, ఎక్స్పైరీ తేదిలు ముద్రించకుండ, పాడైన అమ్మకానికి సిద్ధంగా నిల్వచేసిన దాదాపు 12 రకాల, సుమారు 60,400/ రూపాయల విలువ గల ఐస్ క్రీమ్ ఉత్పత్తులు స్వాధీనంచేసుకున్నారు.వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత,పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్, సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్ ఆద్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్,రాజు తన సిబ్బంది తో న్యాంతబాద్,అమరనాథ్ నడుపుతున్న కిరణ్ ఐస్ క్రీమ్ తయారీ, డిస్ట్రిబ్యూషన్ షాపు లో వరంగల్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజు, ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్, బ్రహ్మాజీ, సంయుక్తంగా దాడి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఫుడ్ సేఫ్టీ నియమాలు పాటించకుండా, తయారీ, ఎక్స్పైరీ తేదిలు ముద్రించకుండ అమ్మకానిక నిలిపివేశారు.నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## బదిలీపై వెళ్తున్న సర్వేయర్ ఎర్ర ప్రగడకు ఘన సన్మానం

**శాయంపేట, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త**



):మండలంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సర్వేయర్ ఎర్ర ప్రగడను తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు తహసిల్దార్ ఆర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఎర్ర ప్రగడ సేవలను కొనియాడారు.మండల పరిధిలోని గట్లకానిర్తి గ్రామ శివారు నుండి వెళ్తున్న ఎన్హెచ్ రహదారి నిర్మాణ పనుల కోసం తక్షణమే సర్వే నిర్వహించి, తన సిబ్బందితో సమన్వయం చేసి మ్యాపింగ్ రిపోర్ట్ సమర్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భూ నిర్వాసితులకు న్యాయమైన నష్టపరిహారం అందించడంలో సర్వేయర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు.అదేవిధంగా, రైతులు సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే స్పందించి, ఆలస్యం లేకుండా సర్వే పూర్తి చేసి రిపోర్టులు అందజేసే విధంగా పనిచేసిన తీరు ఆదర్శనీయం అని తహసిల్దార్ పేర్కొన్నారు. ఆయన సేవలు ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ఏఎస్ఓ ప్రవీణ్ కుమార్,ఎమ్మార్ఐ రమేష్ ఖన్నా, ఏఆర్ఐ రమేష్, జీపీవోలు వంగేటి సత్యం, దేవేందర్, నరేష్, తులసి మోహన్ రామకృష్ణతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్న తొట్ల.రాజు యాదవ్

**కాజీపేట్ ఫిబ్రవరి26(ప్రభాత వార్త)**



వర్ధన్నపేట నియోజకవర్గం లోని కాజీపేట మండల్ 46 డివిజన్లోని మడికొండకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అయిన చేపూరి.అనిల్ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి తొట్ల.రాజు యాదవ్ ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ పల్లపు అర్జున్, మడికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దువ్వ విజయ్ ఇందిరమ్మ కమిటీ నెంబర్ పెనుకుల.వినయ్,అశోక్, కొలంబో, తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న గండ్ర జ్యోతి

**శాయంపేట, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**

శాయంపేట మండల కేంద్రానికి చెందిన కుసుమ రాజు కుమార్తె నిశ్చితార్థ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్, బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆమె ఆత్మీయంగా మాట్లాడి, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. వధూవరులు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ దాసి శ్రవణ్ కుమార్, శాయంపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గాదె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు సుస్థిర ఆదాయం

**జిల్లా ఉద్యాన అధికారి**

**ఆర్. శ్రీనివాసరావు**

వర్ధన్నపేట/ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఆయిల్ పామ్ సాగులో శాస్త్రీయమైన యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే రైతులు అధిక దిగుబడులు సాధించి, ఆర్థికంగా నిలదొక్కుకోగలరని వరంగల్ జిల్లా ఉద్యాన అధికారి ఆర్. శ్రీనివాసరావు అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని రైతు తక్కలపల్లి సత్యనారాయణ రావు ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగులో నీటి యాజమాన్యం, ఎరువుల సమతుల్యత మరియు సస్యరక్షణ చర్యల ప్రాముఖ్యతను వివరించారు. సాగు ప్రారంభం నుండి సరైన జాగ్రత్తలు తీసుకుంటే నాణ్యమైన గెలలు పొందవచ్చని సూచించారు. అభ్యుదయ రైతు సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఒకసారి నాటితే 30 ఏళ్ల పాటు ఆదాయం ఇచ్చే



కల్పవృక్షం ఆయిల్ పామ్ అని పేర్కొన్నారు. పశువుల ఎరువు, సహజ సిద్ధమైన ఎరువుల వాడకంతో భూసారం పెరుగుతుందని, ఎకరాకు నికరంగా 10 టన్నుల దిగుబడి సాధించవచ్చని తన అనుభవాన్ని పంచుకున్నారు. కూలీల కొరత లేకపోవడం ఈ పంటలోని ప్రధానాంశమని వివరించారు. బిందు సేద్యం ద్వారా నీటిని ఆదా చేస్తూనే, ఆటోమేషన్ పద్ధతుల్లో ఎరువులను నేరుగా మొక్క వేర్లకు అందించే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జిల్లాలో పండుతున్న గెలలను కొనుగోలు చేసే విధానం మరియు త్వరలో అందుబాటులోకి రానున్న ఫ్యాక్టరీ నిర్మాణం గురించి వివరించి, రైతుల్లో భరోసా నింపారు.

**ప్రభుత్వ ప్రోత్సాహం రాయితీలు**

మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మరియు ఉద్యాన అధికారులు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి వివరించారు. డ్రిప్ పరికరాలు, మొక్కల కొనుగోలు, నిర్వహణ కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక వెసులుబాటును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునే విధానంపై ఉద్యాన అధికారి రాకేష్ అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు వల్ల వాతావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, ఇతర పంటలను వేధించే కోతుల బెడద ఈ పంటకు ఉండదని, తద్వారా రైతుకు నికర ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు కళ్యాణ్, ప్రణయ్, శివమణి, ఉప సర్పంచ్ జ్యోతి, వార్డు సభ్యులు ,నరసింహా రెడ్డి, యాదగిరి, వెంకటస్వామి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, దేవేందర్ రావు , వివిధ గ్రామాల నుండి వచ్చిన 200 మంది రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

వరంగల్ సిటీ ఫిబ్రవరి26 ప్రభాతవార్త



శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాలు మొదలైయ్యాయి. గురువారం ఉదయం 6సుప్రభాతం 7గంటలకు నిత్య పూజ నిర్వహించారు. 8గంటల నుండి మూల మంత్ర హవనం, 10 గంటలకు శ్రీ నారసింహ సుదర్శన హవనం, స్వామి వారి హంసవాహన సేవ 12 గంటలకు తీర్థ ప్రసాద గోష్టి అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6 మూలమంత్ర హవనం స్వామి వారి హనుమత్ వాహన సేవ అనంతరం తీర్థ ప్రసాద గోష్ఠి. నేటి కార్య క్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు ఆలయం లోని సేవా సమితి సభ్యులు పాల్గొన్నారని ఆలయ ఈ ఓ ఏలపాటి రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాసా చార్యులు పేర్కొన్నారు.

## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో లడ్డు ,పులిహోర వేలంపాట వాయిదా

గీసుగొండ ప్రభాతవార్త

కొమ్మాల నరసింహస్వామి దేవస్థానంలో 272 2026 రోజున లడ్డు ,పులిహోర వేలంపాట నిర్వహించనైనది. కానీ కొన్ని అనివార్య కారణాల దానిని వాయిదా వేయడం జరిగింది అని దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు, కార్యనిర్వాహక అధికారి ప్రసాదు తెలియజేశారు.

## ప్రాథమిక విద్యార్థుల గణిత పరిజ్ఞానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

గీసుగొండ ప్రభాతవార్త.



ఈరోజు వరంగల్ జిల్లా కలెక్టర్ ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషన్ లాంగ్వేజెస్ !! న్యూమరసి) ప్రోగ్రాంలో భాగంగా గీసుగొండ మండలంలోని ధర్మారం ప్రాథమిక పాఠశాలను సందర్శించి రెండవ తరగతి విద్యార్థుల యొక్క గణిత పరిజ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థుల యొక్క ప్రతిభా పాటవాలను గ్రహించిన కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులను గణిత పరిజ్ఞానం పైన ప్రత్యేక శ్రద్ధ చూపేటట్టుచూడాలని గణిత శాస్త్రం యొక్క అవసరము పోటీ పరీక్షలలో ఏ విధంగా ఉపయోగపడుతుంది గణిత శాస్త్ర ప్రత్యేకతలను విద్యార్థులకు కూలంకషంగా వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు డి ఈ ఓ రంగయ్య నాయుడు, ఏ ఎం ఓ సృజన్ తేజ , ఎం ఈ ఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో రిక్రూట్మెంట్ డ్రైవ్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో నేడు(శుక్రవారం) టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ గాయత్రి కమ్యూనికేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో అన్ని గ్రూపుల డిగ్రీ ఫైనల్ ఇయర్ అండ్ పాస్డ్ ఔట్ విద్యార్థులు పాల్గొనవచ్చు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ జితేందర్ అధ్యాపకులు పాల్గొన్నారు. టాటా ఏఐఏ నుండి మేడిపల్లి శివకుమార్, గాయత్రి కమ్యూనికేషన్ నుండి జన్ను జేసన్ పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సాధించడానికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు విజయమార్గాలుగా కావాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :




కాకతీయ యూనివర్సిటీలో సోషల్ సైన్స్ ఆర్ట్స్ విభాగాల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 2047 సాధించడానికి సుస్థిరాభివృద్ధి గోల్స్ విజయాలు మార్గాలు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను ఆచార్య సురేష్‌లాల్ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి సెమినార్‌ను ప్రారంభించారు. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య కే.ప్రతాపరెడ్డి హాజరై మాట్లాడుతూ మొట్టమొదటిసారి కాకతీయ యూనివర్సిటీలో సోషల్ సైన్స్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం గొప్ప అచీవ్మెంట్ గా తెలిపారు. సుస్థిరాభివృద్ధిలో 17లక్ష్యాలు ఉన్నాయని, ఆ లక్ష్యాలు సాధించినట్లయితేనే భారతదేశం పురావృద్ధి దిశగా సాగుతూ సుస్థిరాభివృద్ధి సాధించడానికి వీలవుతుందని తెలిపారు. ఒక ట్రిలియం ఎకానమీగా ఉన్న తెలంగాణ వృద్ధి, తెలంగాణ రైజింగ్ 2047నాటికి మూడు ట్రిలియన్‌ల ఎకానమీగా వృద్ధి సాధించాలని తెలిపారు. ఏఐ టెక్నాలజీ వల్ల 40శాతం జాబ్స్ పోతాయని, క్వాంటం టెక్నాలజీ ఐటి కమ్యూనికేషన్ వంటి లక్ష్యాలు సాధించి, మానవ అభివృద్ధిలో ముందుకెళ్లాలని తెలిపారు. యంగ్ పాపులేషన్ ఎక్కువగా ఉన్న భారతదేశం అర్బనైజేషన్ మానవ అభివృద్ధి నైపుణ్యాలు సాధించినట్లయితే ప్రపంచ అగ్రగామి దేశంగా వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కీలకోపన్యాస చేసిన ధర్బన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సౌత్ ఆఫ్రికా ప్రొఫెసర్ రవీందర్ రేనా మాట్లాడుతూ వికసిత్ భారత్ ఒక యాక్షన్‌ప్లాన్ అని 2023లో ప్రారంభించబడి 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించడానికి తీసుకున్న లక్ష్యంగా తెలిపారు. 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన ద్వారా మాత్రమే వికసిత్ భారత్ సాధించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. భారతదేశంలో పర్యావరణాన్ని కాపాడాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. అనంతరం కేయూ సోషల్ సైన్స్ జర్నల్ ను, కేయూ ఇంగ్లీష్ జర్నల్ వీసి అధ్యాపకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పాలకమండలి సభ్యులు డాక్టర్ రమా డాక్టర్ చిర్రరాజు, వివిధ విభాగాధిపతులు ఆచార్య స్వర్ణలత, డాక్టర్ రాధిక, రాణి, డాక్టర్ మేఘన రావు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ మల్లేశ్వర్, రిటైర్డ్ అధ్యాపకులు, సీనియర్ అద్యాపకులు, విద్యార్థులు, రీసర్చ్ స్కాలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎం ఎల్ ఏ రేవూరి ప్రకాష్ రెడ్డి**

గీసుగొండ ప్రభాతవార్త




మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతోకాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుంది. ఈరోజు సంగెం, గీసుగోండ, 15, 16, 17 డివిజన్లకు చెందిన 50 మంది మైనార్టీ మహిళలకు జాన్ పాక పరిధిలోని గోల్డెన్ విల్లా రిసార్ట్ లో 50 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ లను వరంగల్ జిల్లా కలెక్టర్ పరకాల శాసనసభ్యులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకం లో భాగం గా పరకాల నియోజకవర్గంలో అర్హులైన మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణీ చేయడం జరిగింది .కుట్టు మిషన్లు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయని అన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# వార్డులు అభివృద్ధి చేయడమే ధ్యేయం

**-చైర్‌పర్సన్ పెండెంలక్ష్మీరామానంద్**

**నర్సంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు, 30వ వార్డు, 6వ వార్డుల కౌన్సిలర్లు బాణాల ప్రసన్నశ్రీనివాస్, మాదాసి రవి, పున్నం నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గురువారం పర్యటించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 22వ వార్డు, 30వ వార్డు తోపాటు 6వ వార్డులో పర్యటించి వార్డుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు, ఎమ్మెల్యే సహకారంతో ఎండాకాలంలో నీటి కొరత రాకుండా అవసరమైన దగ్గర బోర్లు వేయించడం జరుగుతుందని, అసంపూర్తిగా ఉన్నటువంటి మురుగునీటి కాలువలను నిర్మించి వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని, అదేవిధంగా సీసీ రోడ్ల నిర్మాణము చేసి పారిశుధ్య సమస్య లేకుండా నిరంతరము వార్డులో మున్సిపల్ కార్మిక సిబ్బందితో పరిష్కరిస్తామని, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి సంబంధించిన స్థలంలో ఎమ్మెల్యే సహకారంతోటి మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం త్వరలో చేయబట్టబోతున్నామని, అదేవిధంగా వార్డులకు అవసరమైన పనులను ముందుండి చేయించి వార్డుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, వార్డు ఆఫీసర్స్ చకిలం నాగరాజు, గుగులోతు శ్రీకాంత్, వేమా నారాయణ, మున్సిపల్ జవాన్ దేగల కుమార్, బోడ మొగిలి, ఎలక్ట్రీషన్ డిపార్ట్మెంట్ గంట రామిరెడ్డి, వాటెన్ సెక్షన్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్, వాటర్ లైన్మెన్ రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపెల్లి శ్రీనివాస్, కోల చరణ్, కోల వెంకటేశ్వర్లు, మైబు పాషా, కొప్పు అశోక్, పోతిరెడ్డి నరసింహారెడ్డి, గడ్డం శ్రీనివాస్, ధోని చేరాలు, కుచన రాజు, కొప్పు రాజు, పోగుల ప్రభుదాస్, బాణాల రమేష్, తాంఁడ్ర అశోక్, మడికొండ రంజిత్, బోడ సునీల్, అనపర్తి సతీష్, గడ్డం ప్రవీణ్, అగరపు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభయాసం ద్వారా ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమకారుల హామీలపై రాష్ట్ర హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్న తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వము అభయాసం ద్వారా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి 8 వారాల గడువు ఇవ్వడం తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులకు ఆశాజనకమని హర్ష నియమని తెలంగాణ ఉద్యమకారుల వ్యవస్థాప అధ్యక్షులు పంజాల వెంకట్‌గౌడ్ అన్నారు. నర్సంపేట డివిజన్లోని జిల్లా అధ్యక్షులు టౌన్ బాధ్యులు ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చేసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారి ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 26 నెలలు కావస్తుంది రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు తెలంగాణ ఉద్యమకారులకి గత ప్రభుత్వము లాగా ఉద్యమకారులను విశ్వసించమని రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెడుతున్న అభయ హస్తం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులను ఆదుకుంటామని వారికి కావలసిన విధంగా ఉద్యమకారులను ప్రశంసా పత్రంతో పాటు ఫ్రీడమ్ ఫైటర్‌గా ప్రకటిస్తారని, ఉచిత రైలు బస్సు పాస్ 250 గజాల స్థలము ఉద్యమకారుల యొక్క పిల్లలకి ఉన్నతమైన చదువులు ఉద్యమకారులకు రావలసిన అన్ని రంగాల్లో సమాన వాటా కల్పిస్తామని ఇప్పటివరకు 26 నెలలు కావస్తున్న హామీలు నిరవేర్చలేదని ఇట్టి పై [illegible] ఉద్యమకారులు రాష్ట్ర [illegible] సంప్రదించగా హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యమకారుల యొక్క ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఎనిమిది వారాల గడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు మండల బాధ్యులు టౌన్ బాధ్యులు సంగం మహేందర్, మిట్టపల్లి అంజయ్య, కే గవర్ సింగ్, జన్ను శ్రీనివాస్, మోత జయపాల్ రెడ్డి, జన్ను శ్రీనివాస్, అందే అశోక్, పెండ్యాల బిక్షపతి, పెండాల మునీందర్, మిట్టగడపల రవి, పెండ్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**దుగ్గొండి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త**

మర్రిపల్లి గ్రామానికి చెందిన మైదం సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ పరామర్శించి ఓదార్చారు.ఎలా మృతి చెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.మృతి కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేశారు.ఈ పరామర్శలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కుంట రాజుకుమార్, వార్డు సభ్యులు గాజు శివాజీ, డ్యాగం రాణి నర్సింగ్‌రావు, ఎరుకుల పద్మ, బుచ్చిరెడ్డి,నాయకులు రాజు, చిన్న రాజయ్య, గొర్రె రవి, ఇట్టబోయిన ఐలయ్య, సాంబయ్య, రాజు, రమేష్, సురేష్, రమేష్, రాజు, లింగయ్య,మైపాల్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

**దుగ్గొండి,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన రడం సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మృతుడి కుటుంబాన్ని కుమారులు రడం సదానందం, శ్రీనివాస్, రాంబాబులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం పరామర్శించి ఓదార్చారు.ఎలా మృతి చెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమాలభద్రయ్య, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, నాయకులు రొట్టె రమేష్, తోటకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికల పంపిణీ



చెన్నారావుపేట,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలోని గుట్టపై ఉన్నటువంటి శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి దేవాలయంలో 12వ వార్షిక కళ్యాణ మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలంటూ ప్రజా ప్రతినిధులు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కళ్యాణ పత్రికలను పంపిణీ చేశారు. నేటి రాత్రి 8 గంటలకు ఈ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు కసివొజ్జల శివకృష్ణచార్యులు, గ్రామ పెద్దలు వెల్లడించారు.ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం, మార్చి 3న జాతర (ప్రభ బండ్లు), మార్చి 7 న స్వామి వారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు కోనాపురం కాల్ నాయక్ తండ గ్రామాల సర్పంచులు మైదం రాకేష్ తిరుపతిలో ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు అనంతరం వారు తాసిల్దారు అబిద్ అలీ ఎస్ఐ రాజేష్ రెడ్డి తో పాటు మరి కొంతమంది అధికారులకు వైద్యులకు నాయకులకు అందించారు.అన్న ప్రసాదానికి చెన్నారెడ్డి సహకారం కాగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు పొగరు చెన్నారెడ్డి భక్తులకు తోడ్పాటు అందించేందుకు ముందుకు వచ్చారు. ఆలయం వార్షిక కళ్యాణ మహోత్సవ జాతరకి అన్న ప్రసాదం నిమిత్తం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో గ్రామ సర్పంచ్ అభ్యర్థనకు చెన్నారెడ్డి 150 కిలోల అన్న ప్రసాదం విరాళంగా అందించారు.కాగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందిస్తున్న చెన్నారెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సంపేట వార్త

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో రైతు సోదరులు 68 వేల ఎకరాలలో పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి నర్సంపేట నియోజకవర్గంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్‌కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు భూంపెల్లి దేవేందర్‌రావు పాల్గొన్నారు.

## టీకా కార్యక్రమం పై అవగాహన సదస్సు




**నెక్కొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

14 సంవత్సరాలు నిండిన బాలికలకు వేసే హెచ్ పివి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) టీకా కార్యక్రమం పై అలంకాని పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. బాలికల్లో గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ గుర్తించేందుకు ఈ టీకా దోహదపడనుంది కాగా ప్రభుత్వం నూతనంగా అందించే ఈ టీకా ఈనెల 28న ప్రారంభం కానుంది కాగా ప్రజల్లో అపోహలను తొలగించేందుకుగాను జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు వైద్యాధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ అఖిల్‌ల ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి ఆశ కార్యకర్తలకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు అంగన్వాడి టీచర్లకు సదస్సు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ టీకా బాలికలకు క్యాన్సర్ నుండి రక్షణగా ఉంటుందన్నారు. క్యాన్సర్కు అనుబంధంగా ఉండే వ్యాధులను సైతం అరికడుతుందన్నారు. గ్రామస్థాయిలో దీనిపై ప్రజలకు వివరిస్తూ కార్యక్రమం విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. టీకా వేసుకోవడంపై ఎలాంటి అనుమానాలు లేవన్నారు. ఒకవేళ ఉన్న వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో వేలాది రూపాయలు ఖర్చు చేసే కంటే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఈ టీకాను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి దేవేందర్ పరామర్శ

**దుగ్గొండి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త**



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన రడం సారయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం మృతుడి కుటుంబాన్ని కుమారులు రడం సదానందం, శ్రీనివాస్, రాంబా బులను బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌం డేషన్ వ్యవస్థాపకులు దేవేందర్ ముదిరాజ్ ఓదార్చారు.ఎలా మృతి చెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.మృతుడి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఈ పరామర్శలో ఫౌండేషన్ సభ్యుల పిట్టల కుమార్, దండు రాజేందర్, అఖిల్, బండారి రమేష్, ప్రకాష్, మేక రాజు, అనిల్, భాస్కర్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య వాహనంపై నరసింహుడు

**వైభవంగా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర**

**రేగొండ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

మండలంలోని శ్రీ కోటంచ లక్ష్మీ మ్నరసింహస్వామి బ్రహ్మోత్స వాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారిని సూర్య వాహన సేవపై ఆలయ మాడవీధుల గుండా పూజారుల మంత్రోత్స రాల నడుమ, డప్పు చప్పులతో ఊరేగింపు





నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్య వాహన సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రం స్వస్తి వచనము, శేష వాహన సేవ, అంకురారోహణము వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. న డ ే ు లక్ష్మీ మ్నరసింహస్వామి తలం బ్రాలు లక్ష్మీ మ్



నరసింహస్వామి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం వైభవంగా తలంబ్రాల కార్య క్రమాన్ని నిర్వహించనున్నారు. స్వామివారి తలంబ్రాల కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు పట్టు వస్త్రాలు తీసుకువస్తారని ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు.

## గిరిజన శాఖలో అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



గిరిజన సంక్షేమ శాఖలో ద్వితీయ శ్రేణి భాషా పండితులను, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించాలి మరియు గిరిజన సంక్షేమ పాఠశాలల, ఉపాధ్యాయుల, విద్యార్థుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ రెండవ దశ పోరాటంలో భాగంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి గారికి టీపీటీఫ్ జయశంకర్ జిల్లా పరిపాలనాధికారి కు మెమోరాండం సమర్పించడమైనది. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పోస్టులను అప్ గ్రేడ్ చేసి, వెంటనే పదోన్నతులు కల్పించాలి.కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి, టైం స్కేళ్లను వర్తింపజేసి, మొదటి తేదీన వేతనాలు చెల్లించాలి.బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి. 317 అమలు అనంతరం మిగిలిపోయిన స్పౌజ్,మెడికల్ గ్రౌండ్, స్థానికత కోల్పోయిన టీచర్లకు న్యాయం చేయాలి. కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి, పదోన్నతులు ఇవ్వాలి. కన్వర్టడ్ ఆశ్రమ పాఠశాలలను 10వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేయాలి. అన్ని సబ్ జెక్టుల టీచర్లను నియమించాలి. ప్యాటర్న్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలి.ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి. అన్ని జిల్లాల్లో ఒకే విధమైన పరిపాలన, పర్యవేక్షణ, అకడమిక్ విధానం అమలు చేయాలి. అకడమిక్ పర్యవేక్షణకు విద్యా సంబంధిత అధికారులను నియమి ంచాలి. సర్వీస్ పర్స న్లను నియమించాలి. వసతి గృహాలకు హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులు మంజూరు చేయాలి.గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు పీఎస్ ఎచ్ ఎం పోస్టులు మంజూ రు చేయాలని భూపాలపల్లి జిల్లా మెమోరాండం అందజేశారు. జిల్లా అధ్యక్షులు బానోతు సేవ నాయక్, సమ్మయ్య, పెద్దన్న పాల్గొన్నారు.

## 7వ వార్డు అభ్యర్థి నీరుటి హైమలక్ష్మినారాయణకు సన్మానం

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:**



మహబూబాబాద్‌లో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నీరుటి హైమలక్ష్మినారాయణ గెలుపొందగా గురువారం టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. గురువారం రజాల్‌పేటలోని వారి స్వగృహంలో కలసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు ఎండి అరుణ్, అర్బన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్, గాడిపెల్లి వెంకన్న పాల్గొన్నారు.

## అడ్వాంట గోల్డెన్ వండర్ మిర్చితో సిరుల పంట

**క్షేత్ర ప్రదర్శనలో రైతులకు అవగాహన**

**మహాదేవపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

అడ్వాంట సీడ్స్ కంపెనీకి చెందిన గోల్డెన్ వండర్ మిర్చి రకం సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామానికి చెందిన రైతు కొడవండ్ల నారాయణ తన పొలంలో సాగు చేసిన మిర్చి తోటలో గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది రైతులు తరలివచ్చారు.

**చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడి**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా గోల్డెన్ వండర్ రకం అన్ని రకాల చీడపీడలను, ముఖ్యంగా నల్ల తామర పురుగు ఉధృతిని తట్టుకొని నిలబడిందని తోటను సందర్శించిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మొక్క ఏపుగా పెరగడమే కాకుండా, కాయ నాణ్యత, రంగు మరియు దిగుబడి ఆశాజనకంగా ఉందని వారు పేర్కొన్నారు.

**నాణ్యమైన విత్తనాలే రైతుకు శ్రీరామరక్ష...**

ఈ సందర్భంగా కంపెనీ మేనేజర్ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవడం ద్వారానే వ్యవసాయంలో లాభాలు గడించవచ్చని సూచించారు. అడ్వాంట వారి గోల్డెన్ వండర్ రకం తక్కువ పెట్టుబడితో రైతులకు మేలైన ఆదాయాన్ని అందిస్తుందని, పంట కాలం పూర్తయ్యే వరకు మొక్క దృఢంగా ఉంటుందని వివరించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలను కంపెనీ ఎల్లప్పుడూ అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వాంట డిస్ట్రిబ్యూటర్లు కడార్ల శంకర్, కటకం అశోక్, మరియు డీలర్లు సంపత్, రాజకుమార్, రాజబాబు, రాకేష్ పాల్గొన్నారు. కంపెనీ ప్రతినిధులు తోట సమ్మయ్య, శ్రీకాంత్ రైతులకు క్షేత్రస్థాయిలో పంట విశిష్టతను వివరించారు.



**జయశంకర్ వార్త**



**భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు**

## ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు

**నాలుగో వార్డ్ కౌన్సిలర్ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగదీశ్వర్**

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**



భూపాలపల్లి మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు ఎటువంటి అధికార పదవిలో లేకున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారని భూపాలపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్, నాల్గవ వార్డు కౌన్సిలర్ కన్నం యుగేందర్ ఆరోపించారు. గురువారం ఆయన భూపాలపల్లిలో మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీలోని నాలుగవ వార్డులో మాజీ కౌన్సిలర్ ముంజల రవీందర్ అక్రమంగా ఇందిరమ్మ ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్నాడన్నారు. ప్రజాప్రతినిధులు లేదా అధికారులు పంపిణీ చేయాల్సి న పత్రాలు ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్లడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని కలెక్టర్ వెంటనే విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇల్లు అందుతున్నాయా లేదా అనే అనుమానాలు అనేక సందేహాలు మున్సిపాలిటీలో నెలకొనడం జరుగుతుందని ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అధికారం లేని వాళ్ళు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పత్రాలు పంపిణీ చేస్తే అర్హులకు అన్యాయం జరిగి అనర్హులకు న్యాయం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో అర్బన్ ప్రధాన కార్యదర్శి జోడు కృష్ణ మనోహర్ రెడ్డి కార్యాలయ కార్యదర్శి తిరుపతి మీడియా సెల్ కన్వీనర్ మునిందర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఒరుగంటి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలో 25వ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యాదవ కాలనీకి చెందిన సురిమిండ్ల నయన్ (29) అనే యువకుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన జరిగింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో మరో బైక్ వేగంగా మరియు నిరక్ష ్యంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలు తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు పాటించాలని సూచించారు:.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి... అధిక వేగం, నిరక్ష ్య డ్రైవింగ్ చేయకూడదు... ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి... రాత్రి సమయంలో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి... యువత ముఖ్యంగా స్టంట్స్, రేసింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి.ప్రజల ప్రాణ భద్రతే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని భూపాలపల్లి ఇన్స్పెక్టర్ డి. నరేష్ కుమార్ కోరడం జరిగినది



# మానుకోటలోనే రైల్వే మెగా మెయింటనెన్స్ డిపో ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:



రైల్వే మెగా మెయింటనెన్స్ డిపోను మహబూబాబాద్‌లోని ఏర్పాటు చేయాలని డిపో సాధన కమిటీ బాధ్యులు కోరారు. గురువారం మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్ నిలలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ మల్లాడి శ్రీనివాస్‌ను కలసి సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. మహబూబాబాద్‌లో అధికంగా గిరిజన జనాభా కలిగి ఎటువంటి ఉపాధి లేని యువత, నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన జనరల్ మేనేజర్ రైల్వే బోర్డు ఆమోదానికి పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డిపో ఏర్పాటుకు సంబందించి ఉచితంగానే స్థలం ఇస్తున్నట్లు ప్రతిపాదనలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సాధన కమిటీ బాధ్యులు డాక్టర్ డోలి సత్యనారాయణ, మైన శ్రీనివాసులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి ఫరీద్, రజక సంఘం నాయకులు దుగ్గి గోపాల్, టిపిజెఎసి నాయకులు బుర్ర గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# కలెక్టర్ బదిలీతో ఆనందం వ్యక్తం చేసిన నాయకులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా అద్వైత్‌కుమార్‌సింగ్ విధులు నిర్వహించగా బదిలీ ఉత్తర్వులు జారీ కావడంతో గిరిజన, ప్రజాసంఘాల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన జిల్లాగా ఉన్న మహబూబాబాద్‌లో గిరిజనుల సమస్యలు పరిష్కారం కాలేదని, జిల్లాలో ఏ విదమైన అభివృద్ధి జరుగలేదని ఆరోపించారు. కలెక్టర్‌ను బదిలీ ఉత్తర్వులు ఇచ్చినందున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వస్తున్న కలెక్టర్ స్నేహాశబరీష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాను అభివృద్ధిపథంలో నడిచే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏల్ది మల్లయ్య, భీమానాయక్, రవీందర్‌నాయక్, బాలాజీనాయక్, వస్త్రాంనాయక్, బాలకృష్ణ, సంతోష్‌నాయక్, అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మన అందరి బాధ్యత

## -టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:

రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు, డిఎస్పి తిరుపతిరావు సూచనల ప్రకారం అరైవ్ అలైవ్-2026 అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ నెల 22 నుండి 28వరకు వారం రోజుల పాటు రెండవ దశ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో లైన్ డ్రైవింగ్ అండ్ సేఫ్టి ఓవర్ టేకింగ్, హెల్మెట్, సీటుబెల్టు వినియోగం, మద్యం సేవించి వాహనం నడుపడంపై కఠిన చర్యలు, భారీ వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు, రక్షణాత్మక డ్రైవింగ్ పద్ధతులుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 60మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, 50మంది డ్రైవర్లకు డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు సహకరించాలని కోరారు. రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.




# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

బయ్యారం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:




బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాదీనం చేసుకొని సీజ్ చేసినట్లు బయ్యారం తహాశీల్దారు నాగరాజు తెలిపారు. బుధవారం రాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారంతో జగ్గుతండా గ్రామ సమీపంలో పాఖాల యేటి నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ సిబ్బంది పట్టుకొని తహాశీల్దారు కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా తహాశీల్దారు మాట్లాడుతూ మండలంలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినా, ఇసుక డంపింగ్ చేసినా చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని తహాశీల్దారు హెచ్చరించారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

గార్ల,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు రోడ్డుభద్రతపై అవగాహన కలిగి ఉండి నియమాలు పాటించాలని ఏఎస్సై వెంకటరెడ్డి అన్నారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, ప్రాణాలు కాపాడే రక్షణ చర్యలను వివరించారు. రోడ్డు భద్రతానియమాలు పాటిస్తూ వాహనాలు నడుపడం ప్రతి పౌరుడి కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సిరాజ్‌పాషా, హోంగార్డు హన్మంతు, వైద్యులు రాజ్‌కుమార్ జాదవ్, టిఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఈరునాయక్, శ్రీనివాస్ నాయక్, చిట్టి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# లెక్షరర్ పై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 26,ప్రభాత వార్త :



మహబూబాబాద్ జిల్లా జె ఎన్ టి యు కళాశాలకు చెందిన లెక్షరర్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. వివరాల్లో కి వెళితే స్థానిక జె ఎన్ టి యు కళాశాలలో లెక్షరర్ గా విధులు నిర్వహిస్తున్న నీరుటి ఉదయ్ కిరణ్ పట్టణం లోని ముడుకోట్ల సెంటర్ లో కిరాయి కి నివాసం ఉంటున్నాడు. గురువారం ఇంట్లో ఉన్న సమయం లో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మాట్లాడాలని మెడ పైకి తీసుకెళ్లి తీవ్రంగా కొట్టారు. గమనించిన కుటుంబ సభ్యులు ఒ ప్రైవేట్ ఆసుపత్రి కి తీసుకెళ్లి చికిచ్చా అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వేసవిలో త్రాగునీటికి చెక్

## -సర్పంచ్ గుగులోతు శాంతి

బయ్యారం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:



బయ్యారం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు ముఖ్యంగా త్రాగునీటి సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకరావడంతో త్రాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని రాబోయే వేసవిలో బయ్యారం గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ గుగులోతు శాంతి తెలిపారు. అందులో భాగంగా గురువారం గ్రామ పంచాయతీ పరిధిలోని మంచినీటి బావి వద్ద కొత్తమోటారు, పైప్‌లైన్ పునరుద్దరణ పనులను సర్పంచ్ శాంతి స్వయంగా దగ్గరుండి పారిశుధ్య కార్మికులతో పనిచేయించారు. లతీఫ్, కంబాల ఐలయ్య, పారిశుధ్య కార్మికులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఇల్లందు గోడపత్రిక ఆవిష్కరణ

బయ్యారం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:



సేవాలాల్ మహారాజ్ జయంతి ముంగిపు ఉత్సవాలు ఈ నెల 28న ఇల్లందులో జరుగనున్న నేపథ్యంలో గురువారం బయ్యారం మండలకేంద్రంలో సంబందిత గోడపత్రికను ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబునాయక్ ఆవిష్కరించారు. ఈ నెల 28న సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి, భారీ బోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు ఉత్సవాల సభకు నియోజకవర్గంలోని ఐదు మండలాల అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు, మేధావులు, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధరావత్ ప్రేమ్‌చంద్‌నాయక్, భూక్య నాగేశ్వరరావు నాయక్, భూక్య రవినాయక్, సాధువు అజ్మీర కళ్యాణ్‌నాయక్, భరణినాయక్, రాజశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఎల్ఐసి ఉద్యోగి హఠాన్మరణం

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:



గుండెపోటుతో జీవిత భీమా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి హఠాన్మరణం చెందిన విషాదకర సంఘటన గురువారం జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితె మహబూబాబాద్ జిల్లాలోని రంగశాయిపేట గ్రామానికి చెందిన పులి హన్మంతుబాబు మహబూబాబాద్ జీవితభీమా సంస్థలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం ఇంటి వద్ద ఉన్న సమయంలో అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గమద్యలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హన్మంతుబాబు మరణంతో జీవితభీమా సంస్థ కార్యాలయంలో విషాదచాయలు అలుముకున్నాయి. కాగా అతనికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు.

# గొల్లపల్లిలో ముమ్మరంగా సిసి రోడ్డు పనులు

**సర్పంచ్ కిషన్ నాయక్ ప్రత్యేక చొరవ**
**ప్రజా సౌకర్యమే ధ్యేయం..**
**రోడ్డు సైడ్ మట్టి పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్**
**అభివృద్ధి పథంలో గొల్లపల్లి..**
**సిసి రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయించిన కిషన్ నాయక్**

కాటారం , ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



కాటారం మండలం శంకరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డుకు ఇరువైపులా మట్టి పోపించే పనులను సర్పంచ్ కిషన్ నాయక్ దగ్గరుండి పర్యవేక్షి ంచారు. సాధారణంగా సిసి రోడ్లు వేసినప్పుడు రోడ్డుకు, పక్కన ఉన్న భూమికి మధ్య ఎత్తు తేడా ఉండటం వల్ల వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్, వర్షాకాలంలో రోడ్డు అంచులు దెబ్బతినకుండా మరియు ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్డుకు రెండు వైపులా నాణ్యమైన మట్టిని పోపిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష ్యమని తెలిపారు. వార్డు సభ్యులు మరియు గ్రామస్తుల సహకారంతో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు సైడ్ మట్టి పోయడం వల్ల రోడ్డు మన్నిక పెరగడమే కాకుండా, వాహనాలు సులభంగా వెళ్లడానికి వీలుంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షి స్తుండటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తొర్రూరు వార్త

## ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలోటాలెంట్ టెస్ట్

నెల్లికుదురు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త



ప్రతిభను వెలికితిసెందుకే టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుట్లు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఇసంపేల్లి పవన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని మునిగలవీడు నెల్లికుదురులో ఉండబడిన 10వ తరగతి విద్యార్థులు జరగబోయే పరీక్షలు వారికి ముందస్తుగా ఒక మంచి ఆలోచన విజ్ఞానాన్ని పెంపొందించే విధానాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. మండల కార్యదర్శి బి. నవీన్. మరియు మండల నాయకులు సిద్దు. విక్రమ్.సన్నీ. వంశీ. అఖిల్. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## పిల్లల కుల వివరాలు ఐఎస్ఎంఎస్ లో తప్పనిసరి

**కాటారం మండల విద్యాధికారిని శ్రీదేవి**

కాటారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త





పాఠశాలల్లో విద్యార్థుల కుల వివరాలు ఆన్‌లైన్ నమోదు తప్పనిసరిపాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు కాటారం మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల కులం (క్యాస్ట్) మరియు ఉపకులం (సబ్‌కాస్ట్) వివరాలను ఐఎస్ఎంఎస్ తెలంగాణ వెబ్‌సైట్‌లో నిర్దేశిత సమయానికి తప్పనిసరిగా నమోదు చేయాలని మండల విద్యాధికారిణి శ్రీదేవి ఆదేశించారు.

**పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి..**

ఈరోజు జారీ చేసిన ప్రకటనలో శ్రీదేవి తెలిపిన విధంగా, ప్రతి పాఠశాల ప్రిన్సిపల్‌లు మరియు అధికారులు విద్యార్థుల అందరి కులం, ఉపకులం వివరాలను ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో ఇన్‌పుట్ చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి కాకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆదేశాలు రాష్ట్ర విద్యాశాఖ దిగుమతుల మేరకు అమలు చేస్తున్నామని ఎంఈఓ చెప్పారు. సమయ పరిమితి మరియు మార్గదర్శకాలు పాఠశాలలు నిర్దేశించిన తేదీకి ముందుగానే వివరాలు అప్‌లోడ్ చేయాలని, ఏవైనా సందేహాలకు ఎంఈఓ కార్యాలయానికి సంప్రదించాలని శ్రీదేవి సూచించారు. ఐఎస్ఎంఎస్ తెలంగాణ పోర్టల్ ద్వారా ఈ ప్రక్రియ సులభంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ చర్య ద్వారా విద్యార్థుల సమగ్ర అంశాలు డిజిటల్‌గా రికార్డు చేయబడి, ప్రభుత్వ పథకాల అమలులో సహాయ పడుతాయని అధికారి వివరించారు. కాటారం మండలంలోని పాఠశాలలు ఈ ఆదేశాలను త్వరగా అమలు చేస్తామని ధీమాతో తెలిపారు.

## కొత్తపేటలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన సర్పంచ్

బయ్యారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీలో దుంద్ర ముత్తయ్య దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం ఇచ్చిన రూ. 5లక్షల ఆర్థిక సాయంతో ఇల్లు నిర్మించుకున్న నూతన గృహాన్ని కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్ రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్‌నాయక్‌ను, పంచాయతీ సెక్రటరీ అలీని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఎల్కేశ్వరంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన దుద్దిళ్ళ శ్రీను బాబు

మహాదేవపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో సందడి నెలకొంది. గ్రామానికి చెందిన రాళ్లబండి వినోద్ శృతి దంపతుల వివాహం ఇటీవల ఘనంగా జరిగింది. ఈ నేపథ్యంలో, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు నేడు వారి నివాసానికి స్వయంగా విచ్చేశారు. నూతన వధూవరులను ఆత్మీయంగా పలకరించి, వారికి పుష్పగుచ్ఛం అందించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన వినోద్, శృతి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. కార్యకర్తలు మరియు అభిమానుల కుటుంబాల్లో జరిగే ఏ చిన్న శుభకార్యానికైనా సమయం కేటాయించి హాజరయ్యే దుద్దిళ్ళ శ్రీను బాబు, నేడు ఎల్కేశ్వరంలో నూతన దంపతులను ఆశీర్వదించడం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. దుద్దిళ్ళ శ్రీను బాబు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వధూవరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో ఇసుక

చిన్నగూడూరు, ఫిబ్రవరి 26, ప్రబాతవార్త:

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో ఇసుక అందించాలని చిన్నగూడూరు తహశీల్దారు సంపత్‌కుమార్ తెలిపారు. గురువారం తహశీల్దారు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఇసుక కూపన్లు పొందేందుకు ట్రాక్టర్ యజమానులు తప్పనిసరిగా సరైన పత్రాలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరుపత్రం, పంచాయతీ కార్యదర్శి ధృవీకరణ, ట్రాక్టర్ యజమాని రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవర్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన చెల్లుబాటు అయ్యే లీగల్ పత్రాలు ఉన్న వారికే అనుమతి ఉంటుందని తెలిపారు. అనుమతి లేకుండా ఎవరు ఇసుక అక్రమ రవాణా చట్టం పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## విద్యార్థి పై హత్యా ప్రయత్నం నిరక్ష్యం వహిస్తున్న పాఠశాల యజమాన్యం

తొర్రూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పట్టణ కేంద్రంలోని ఆర్యభట్ట పాఠశాలలో చదువుతున్న పెద్ద వంగర మండలం టిక్య తండాకు చెందిన విద్యార్థి పై గుర్తు తెలియని వ్యక్తులు హత్యా ప్రయత్నం చేశారనేది కలకలం రేపు తోంది. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లోపమే కారణమని బాధిత తల్లి ఆవేదన వ్యక్తం చేశారు, విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం విలేకరులతో మాట్లాడుతూ బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు టవల్స్ తో కట్టివేసి ఉరి వేయడానికి ప్రయత్నం చేశారని మా గ్రామానికి చెందిన విద్యార్థి బయటికి వెళ్లి వచ్చే క్రమంలో టవల్స్ తో వేలాడుతున్న బాబుని కిందికి దించారని తెలిపారు ఈ విషయాన్ని పాఠశాలలో పనిచేసే వ్యక్తి ఫోన్ తో మా పిల్లలు విషయాన్ని తెలియజేశారు పాఠశాల యజమాన్యాన్ని అడిగితే పొంతనలేని సమాధానాలు చెబుతూ విషయాన్ని దాటవేస్తున్నారని తెలిపారు పాఠశాలలో సీబీఎస్ఈ క్లాసుల కోసం నూతన నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో తమ పిల్లలను బలి ఇవ్వాలని యాజమాన్యం భావించిందని ఆరోపించారు. కష్టపడి బిడ్డలను చదివించు కుంటుంటే ఇలాంటి ఘటన జరగడం పై ఆమె కన్నీరు మున్నీరవు తున్నార వెంటనే పోలీస్, విద్యాశాఖ అధికారులు విచారణ జరిపి నిందితులపై ,పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**పాఠశాల కరస్పాండెంట్ మూల మధుకర్ రెడ్డి నీ వరణ కోరగా** మా పాఠశాల పై కొంతమంది వ్యక్తులు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఎటువంటి సంఘటనలు పాఠశాలలో జరగలేదని వారు తెలిపారు.

## ఇర్సులాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల తనిఖీ

**-జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాంనాయక్**

బయ్యారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాలను జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాంనాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందిస్తున్న మెనూ, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్‌ల్యాబ్‌ను పరిశీలించారు. పదోవ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న 60రోజుల యాక్షన్‌ప్లాన్‌పై విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. తనిఖీ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ డిడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి. శోభన్‌బాబు, డిప్యూటి వార్డెన్ లాలయ్య, సీరాసింగ్, శ్రీను, తులసిదాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు సిద్ధం కావాలి

**మహిళా సర్పంచ్‌ల భర్తల పెత్తనం తగదు**
**నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేయాలి**
**ఆమోదయోగ్యమైన పెండింగ్ బిల్లులే చెల్లించాలి**
**అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే**

*గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



వచ్చే వేసవి కాలంలో గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చేసుకోవడానికి ఆయా సర్పంచ్‌లు ఇప్పటి నుండే ప్రణాళికా బద్ధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. గ్రామపంచాయతిల పరిధిలో ఎవరికి ఏ సమస్య ఎదురైనా వాటి పరిష్కార భాధ్యత సర్పంచ్‌లదేనన్నారు. రానున్న వేసవి ధృష్ట్యా మిషన్ భగీరథ మంచినీటి సరఫరా నిర్వహణతో పాటు ప్రత్యామ్నాయ నీటి సరఫరా వనరులను కూడా సిద్ధం చేసి పెట్టుకోవాలన్నారు. ఏ కారణాల చేతనైనా మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినపుడు ప్రజలకు తాగు నీటి సమస్య రాకుండా ఇది దోహదపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఇటీవల విడతల వారీగా విడుదలవుతున్న నిధుల వినియోగంపై నూతన సర్పంచ్‌లు కొంత అయోమయంతో ఉన్నారని, ప్రత్యేకాధికారుల పాలనలో ఖర్చు చేసామని చెపుతూ పంచాయతి కార్యదర్శులు పెండింగ్ బిల్లుల పేరుతో నిధులు విడిపించుకుంటున్నారని తన ధృష్టికి తెచ్చినందున పెండింగ్ బిల్లుల చెల్లింపు విషయంలో పంచాయతి కార్యదర్శులు ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని, అలా జరిగినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రత్యేకాధికారుల సమయంలో జరిగినట్లుగా చెపుతున్న అభివృద్ధి పనులు, నిర్వహణ వ్యయాలపై ప్రస్తుత సర్పంచ్‌లు, పాలవర్గంతో కలిసి వాటిని పూర్తిగా పరిశీలించిన తర్వాత అవి ఆమోదయోగ్యమైతే మాత్రమే చెల్లింపులు జరపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పంచాయతి కార్యదర్శులు తమ పాత పద్ధతులను మార్చుకోవాలన్నారు. పంచాయతీల పరిపాలనకు సంబంధించి మహిళా సర్పంచ్‌లు తమ భర్తలకు పెత్తనం అప్పగించవద్దన్నారు. ఏ పని ఉన్నా మహిళా సర్పంచ్‌లే స్వయంగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పనులు చేయించుకోవాలన్నారు. అధికారులు కూడా మహిళ సర్పంచ్‌లు వెంట ఉన్నప్పుడు మాత్రమే వారి భర్తలను కార్యాలయాలకు అనుమతించాలని సూచించారు. మహిళలను శక్తివంతం చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం పని చేస్తున్న క్రమంలో మహిళా సర్పంచ్‌లు ఇళ్లకే పరిమితమై ఉండడం సరికాదన్నారు. సర్పంచ్‌లు ఎవరైనా గ్రామాల సమస్యలను గాలికి వదిలేసి కేవలం తమ స్వంత పనులపై మాత్రమే ధృష్టి సారించవద్దని, ప్రజల నమ్మకాలను వమ్ము చేయవద్దని అన్నారు. మండలంలో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను ఈ నెలాఖరు వరకు పూర్తి చేసుకోవాలని, లేకుంటే అవి రద్దవుతాయని అన్నారు. మండలంలో ఇంకా 113 గృహాల నిర్మాణాలు ఇప్పటికీ ప్రారంభించకపోవడం విచారకరమన్నారు. సర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటి దశ ఇళ్లు పూర్తి చేయని గ్రామాలకు రెండవ దశలో ఇళ్లు మంజూరు నిలిపివేస్తామన్నారు. కొత్త పాలకవర్గాలు గ్రామాలలో తాగునీరు, పారిశుద్యం, వీధిదీపాలు, సైడ్‌డ్రెయిన్ల నిర్వహణపై ప్రధానంగా తమ ధృష్టి సారించాలని, కష్టపడి పని చేసే సర్పంచ్‌లకు మాత్రమే సిడిపి నిధులు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పరంగా ఇతర సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 76 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేసారు. ఈ సమీక్షా సమావేశంలో తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎంసివిసి నరేష్‌రెడ్డి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## 780 ఎకరాల్లో మక్కజొన్న పంట నష్టం

గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఈనెల 25 సాయంత్రం బలమైన గాలలతో కురిసిన వర్షానికి మండలంలోని వివిధ గ్రామాల్లో సాగు చేస్తున్న మక్కజొన్న, మిర్చి పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రైతులు అందజేసిన సమాచారం మేరకు గాలివాన కారణంగా 14 గ్రామాలలో 780 ఎకరాల్లో మక్క పంట దెబ్బతిని 480 మంది రైతులు నష్టపోయినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనాకొచ్చారు. ఈ విషయాన్ని ఎఓ మాలిక్ గురువారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మురళీనాయక్ ధృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే కొన్ని గ్రామాలకు వెళ్లి దెబ్బతిన్న మక్క పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# సకాలంలో వయోవృద్ధులకు వైద్యసేవలు అందించాలి

**ఫిబ్రవరి 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:వయోవృద్ధులకు సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రులద్వారా వైద్యసేవలు అందించి వారిని సంరక్షి ంచాలని 64వ డివిజన్ కార్పోరేటర్ ఆవాల రాధికారెడ్డి అన్నారు. ఈరోజు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారి అధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ వారి సౌజన్యంతో వయోవృద్ధులకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరంలో వారు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ఈ ప్రాంతంలో ఉన్న వయోవృద్ధులకు ఆరోగ్యసమస్యలున్నాయని, కుటుంబంలో సంతృప్తికరంగా జీవనంగడుపుతున్న వారికి ప్రభుత్వ వైద్యసేవలు సమయానుకూలంగా అందించి వారి తదనంతర జీవితాలు ఆనందదాయకమూగ కొంసాగాలని కోరినారు. ఉచితవైద్యశిబిరం ఏర్పాటుకు కృషిచేసిన సీనియర్ సిటిజన్స్ ని, వైద్యారోగ్యశాఖ సిబ్బందిని అభినదించారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డి.ఏం.హెచ్.ఓ డా. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఈప్రాంతంలో పల్లె దవఖానాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఉన్నాయని అందరూ అట్టి వైద్యసేవలను వినియోగించుకోవాలని అన్నారు. వాల్మీకి మహర్షికి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి కార్యక్రమాని అధ్యక్షతవహించిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ డి.ఎస్.పి. దామెర నర్సయ్య మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని, ఈప్రాంతంలో స్థానిక ఏం.ఎల్.ఏ. గారిసహకారంతో అవగాహనాకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, గతంలో ఉచిత ఆయుర్వేద మరియు కంటి వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లాసంక్షేమ అధికారిని విశ్వజ హాహారైన పేషెంట్లకు మందులు పంపిణీచేస్తూ వయోవృద్ధులు తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించాలనిఅన్నారు. కార్యక్రమంలో కడిపికొండ మెడికల్ ఆఫీసర్ డా. భజన్ లాల్ నాయక్, డా. హరిత మెడికల్ ఆఫీసర్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి తేరాల యుగంధర్, కొండబత్తిని రాజేందర్, శివనాగుల రమేశ్, వాల్మీకి సంఘ ప్రతినిధులు బొగి కేదారి, కంచనపెల్లి వెంకటయ్య, కుక్కల సమ్మయ్య, నిగ్గుల సతీష్, కుర్ల మోహన్, బోగి శ్రీనివాస్, బోగి లింగయ్య, ముచ్చు పుష్పలీల సుమారు 364మంది వయోవృద్ధులు వైద్యసేవను వినియోగించుకున్నారు.

## నకిలీ కంటి వైద్యుల అరెస్ట్

**కాజిపేట్ ఫిబ్రవరి26(ప్రభాత వార్త)**

మిర్యాలగూడలో నకిలీ కంటి వైద్యుల అరెస్ట్‌లో పోలీసు శాఖ చూపిన,దృఢసంకల్పం ప్రశంసనీయమని హెల్త్ కేర్ రేర్స్,డాక్టర్స్ అసోసియేషన్‌వరంగల్ స్పష్టం చేసింది.క్యాకరీకి వ్యతిరేకంగా వరంగల్ వైద్యుడు, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ డా.వేములపల్లి నరేష్ కుమార్ నేతృత్వంలో చేపట్టిన "మిషన్ మిర్యాలగూడ" కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేయడం ఈ చర్యలకు దారితీసిందని కౌన్సిల్ పేర్కొంది.గతంలో అందిన ఫిర్యాదుల మేరకు 19122025న డా. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో డా.కె.రవి కుమార్, డా.జూకూరు శ్రీకాంత్, విజిలెన్స్ అధికారి రాకేష్ బృందాలుగా ఏర్పడి ఒకేసారి పలు నకిలీ కంటి వైద్య కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో సేకరించిన పక్కా ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పించారు. దీనికి పోలీస్ శాఖ సహాయ సహకారాలు, ప్రజా సంఘాల చేయూత ఎంతో అవసరం అని తెలియ చేశారు.నకిలీ వైద్యుల పై సమాచారం కొరకు టీజీఎంసీ వాట్సాప్ నెంబర్ 9154382727 కి తెలియ చేయాలన్నారు.




## బుర్కా వారి గుంపు పాఠశాల ను సందర్శించిన ఎసిఎమ్‌ఓ రాములు

గంగారం ఫిబ్రవరి 26,ప్రభాతవార్త



గంగారం మండల కేంద్రంలో బుర్కావారి గుంపు,పాఠశాలలో గురువారం మహబూబాబాద్ ఏసి ఎమ్‌ఓ, రాములు సందర్శించి ఈ నెల 23,తారీఖున ఉపాద్యాయుడు గైర్హజరు అనే ప్రకటపై ఎంక్వారీ లో భాగంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు, ఈ నివేదికను పై అదికారులకు ఇవ్వనున్నట్లు అయన తెలిపారు ఈ కార్యక్రమం లో ఎస్సిఆర్పిఎమ్ సుధాకర్ పాల్గొన్నారు

## కాజీపేటలోని సమస్యలపై పోరాడుదాం

కాజిపేట్ ఫిబ్రవరి26(ప్రభాతవార్త



)ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, దాస్యం.వినయ్ భాస్కర్ కాజీపేట పరిధిలోని డివిజన్ ముఖ్య నాయకులతో గురువారం సాయంత్రం కాజిపేటలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దాస్యం. వినయ్ భాస్కర్ మాట్లాడుతూ,స్థానిక సమస్యల పరిష్కారానికై పోరాడుదాం అని పిలుపునిచ్చారు.అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి అసమర్థతను ప్రజలకు వివరిద్దామని సూచించారు.6 గ్యారంటీలు, హామీల అమలు కోసం ప్రజల తరఫున కొట్లాడుదామని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయాలని సూచించారు.అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ.వారికి అండగా నిలవాలని వారి తరుపున పోరాడాలని స్థానిక నాయకులకు దిశా నిర్దేశం చేశారు.బురదజల్లే రాజకీయాలు, అధికార పార్టీ కుట్రపూరిత చర్యల పట్ల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో కాజీపేట పరిధిలోని డివిజన్లో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బీమా,ఆరోగ్య పథకం హర్షనీయం

హనుమకొండ,ప్రభాతవా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కు పెన్షనర్లకు బీ మాతో పాటు ఆరోగ్య పథ కాన్ని తీసుకురావడం హర్ష నియమని తెలంగాణ రెవె న్యూ ఎంప్లాయిస్ నాన్ గెజి టెడ్ అసోసియేషన్ హన్మ కొండ జిల్లా అధ్యక్షులు మరు పట్ల మల్లయ్య గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ పథకాన్ని స్వాగతిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞ తలు తెలిపారు.అలాగే ఇప్పుడున్న పరిస్థితి లో నిత్యా వసర వస్తువుల ధరలు ఆకా శాన్ని అంటుంతున్న తరుణం లో ధరలకు అనుగునంగా రావలసిన పెండింగ్ లో ఉన్న 5 దీతి లు వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు.పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు వారికి రావలసిన అన్ని బెని ఫిట్స్ మొత్తం ఒకేసారి చెల్లిం చాలని కోరారు.పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు,2023 జులై నుండి అమలు చేయవలసిన శిఐది ని 40!! తగ్గకుండా వెంటనే అమలు చేయాలన్నారు.చేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులను వారి స్వంత జిల్లాలకు వచ్చే విధంగా చూడాలని కోరారు.ప్రస్తుతం బదిలీల విషయం లో బ్యాన్ ఉన్నందున బ్యాన్ ఎత్తివేసి ప్రతీ సంవత్సరం సాధారణ బదిలీలు చేపట్టి ఉద్యోగుల వేతనం నుండి ఎలాంటి డబ్బులు వసూలు చేయకుండానే ఆరోగ్య పథకం నగదు రహితంగా అన్ని కార్పొరేట్ హాస్పిటల్లలో అమలు చేయాలని పేర్కొన్నారు.నాన్ గెజిటెడ్ రెవెన్యూ ఉద్యోగులకు అన్ని జిల్లా డివిజన్ కేంద్రాలలో నివాస స్థలాలు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆ యన విజ్ఞప్తి చేశారు.

# మహిళ సాధికారతకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మహిళ సాధికారతకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి లోకి తీసుకురావడానికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నామని, కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేస్తున్నామని , వయో వృద్ధులకు భరోసా కల్పించడం కోసం 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ప్రత్యేక మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క పంచాయతీరాజ్ శాఖ ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా గ్రామ సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాల ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే లక్ష్యంతో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పథం లోకి తీసుకురావడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని ఈ పథకం ద్వారా అనేకమంది మహిళలు వివిధ వ్యాపార రంగాలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో ఉండే మహిళా సంఘాలు సమావేశాలకు నిర్వహించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి శాశ్వత భవనాలు నిర్మించాలని దానిలో భాగంగానే జిల్లాకు దాదాపు 42 శాశ్వత భవనాలు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ మహా జాతరలో మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా వారికి రెట్టింపు ఆదాయం లభించిందని , మహిళలు స్వశక్తితో ఎదగడానికి వారికి సకాలంలో వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధికి పాటుపడడం జరుగుతుందని పేర్కొన్నారు. 60 సంవత్సరాలు నిండిన మహిళలకు కూడా ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయడమే కాకుండా సంఘంలోని సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఆర్థిక బీమా కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, తాసిల్దార్ సుజన్ కుమార్, ఎంపీడీవో వరుణ్ కుమార్, ఎంపీ ఓ మమత,పసర నాగారం సర్పంచ్ భూక్య సుమలత, ఉపసర్పంచ్ సప్పిడి సంజన సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, మాజీ సొసైటీ చైర్మన్ పనాల ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, మిరియాల యాదగిరి రెడ్డి, గొంది కిరణ్, జక్కు రణధీర్ గౌడ్, ఫంగ శ్రీను, పత్రి మధు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య లో నైపుణ్యాభివృద్ధి నాణ్యత పెంచాలి

**-కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :




ఉన్నత విద్యలో నైపుణ్యాభివృద్ధి ద్వారా నాణ్యత పెంపు లక్ష్యంగా ఈ చర్యలు - ఆ దీశగా విశ్వవిద్యాలయ పరిదిలోని డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీలకు మెంటరింగ్‌కు కాకతీయ యూనివర్సిటీ సిద్ధం" అని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షతన, విశ్వవిద్యాలయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, విభాగ సెమినార్ హాల్‌లో ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల ప్రిన్సిపాల్ లతో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యశాఖ, తెలంగాణా కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల విద్యా షెడ్యూల్‌ను విశ్వవిద్యాలయంతో సమన్వయం చేసే దీశగా అడుగులు వేస్తునట్టు, జాతీయ విద్యావిధానం-2020 (ఎన్ఈపీ 2020) తెలంగాణా ఎడ్యుకేషన్ పాలసీ ఆవశ్యకతలకు అనుగుణంగా డిగ్రీ సిలబస్‌లో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని సూచించారు. ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులు, నైపుణ్యాధారిత కోర్సులు, క్రెడిట్ ట్రాన్స్ ఫర్ విధానం, మల్టిపుల్ ఎంట్రీ-మల్టిపుల్ ఎగ్జిట్ వంటి అంశాలను డిగ్రీలో భాగం చేయాలని దిశానిర్దేశం చేసింది. అన్ని కళాశాలలు అపార్ ఐడీలో నమోదు చేసుకుని, వివరాలను సమయానికి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ప్రొఫెసర్ పి.వరలక్ష్మి, అకడమిక్ ఆడిట్ డీన్ ప్రొఫెసర్ జి. హనుమంత్, సీనియర్ ప్రొఫెసర్ పి. మల్లారెడ్డితో పాటు ఆచార్య టి.మనోహర్, ఆచార్య ఎస్. జ్యోతి, ఆచార్య ఎస్. నరసింహ చారి, ఆచారి రాజేందర్ కట్ల, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి వివిధ కళాశాల ప్రిన్సిపాల్‌లు, విభాగ అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పోషకాహారం విషయంలో ఎలాంటి నిరక్ష ్యాల్ని సహించబోమని స్పష్టం చేశారు. వంట సిబ్బంది పరిశుభ్రతను పాటించడంతో పాటు, ఆహార పదార్థాలు తాజావిగా ఉండేలా చూడాలని, గడువు ముగిసిన పదార్థాలను వినియోగించొద్దని ఆదేశించారు. భోజనం బావుంది ప్రతి రోజు ఇలానే చేయాలని వంట సిబ్బందిని అభినందించారు.. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తరచుగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా సమతుల ఆహారం అందించడం ప్రధాన లక్ష ్యమని పేర్కొన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని, విద్యార్థులు మంచి అలవాట్లు అలవరచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. వసతి గృహాల్లో సౌకర్యాలు పరిశీలనకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి పరిశీలన నివేదికలు ఇవ్వాలని తెలిపారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, భద్రతా పరమైన చర్యలపై దృష్టి సారించాలని, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు, ప్రహరీ గోడ పైభాగంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ట్స్ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో "ఆధునిక గ్లోబల్ నిర్మాణంలో సమకాలీన సమస్యలు" అనే అంశంపై నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సు గురువారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణ పరిస్థితుల్లో వర్తక వ్యవహారాలు జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి విస్తరిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ, సమకాలీన గ్లోబల్ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు వ్యాపార రంగంలో నూతన ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సెమినార్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ సదస్సు 150పత్రాలు వచ్చాయని, విజయవంతానికి సహకరించిన అధ్యాపకులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ లో ఫాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 9నుండి 13వరకు "గ్రీన్ అండ్ సస్టెయినబుల్ కెమిస్ట్రీ-ఇన్నోవేషన్ ఇన్ టీచింగ్ అండ్ లాబరేటరీ ప్రాక్టీస్" అనే అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి , రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య జి. హనుమంతు, రసాయన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, ఆచార్య టి.సవితా జ్యోత్స్నతోపాటు విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో కోతుల పట్టివేత

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



ఇటీవల గ్రామంలో కోతుల బెడద అధికమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇళ్లపైకి ఎక్కడం, ఆహార పదార్థాలు అపహరించడం, పాఠశాల విద్యార్థులను, చిన్నారులను భయపెట్టడం వంటి ఘటనలు పెరగడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేయడంతో వెంకటాపూర్ మండల కేంద్రంలో గురువారం గ్రామ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ ఆధ్వర్యంలో కోతులను పట్టివేసే కార్యక్రమం చేపట్టారు. గ్రామస్తుల ఫిర్యాదుల మేరకు అధికారులతో సంప్రదించి ప్రత్యేక బృందాన్ని పిలిపించి కోతులను పట్టించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ...ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. కోతుల బెడద నుంచి విముక్తి కలి గించేందుకు సర్పంచ్ తీసుకున్న చర్యలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు,రామప్ప చైర్మెన్ మిల్కూరి ఐలయ్య, ఎన్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కోటి, కాంగ్రెస్ నాయ కులు శ్రీను,స్వామి,కొంపల్లి రాజిరెడ్డి గ్రామపంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.